జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 12 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 338 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:41 AM , సూర్యాస్తమయం : 06:25 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అవశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

**జగనణమన కంటే ముందే వందేమాతరం**

**ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ

మిగతా1 2లో..

## మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

**భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్**

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ

మిగతా 2లో..

# హస్తగతం కానున్న పురపాలికలు!?

## మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే

**అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు**

**7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్, 2 బిజెపి గెలుపు**

**పలుచోట్ల ఎంఐఎం కీలకం కానుందని వెల్లడి**



హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు కోలాహలం ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. మిగతా 12లో..

## ఓటేసిన పలువురు ప్రముఖులు

- కొడంగల్‌లో ఓటేసిన సీఎం రేవంత్
- మధిరల ఓటేసిన భట్టి విక్రమార్క
- మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఉద్రిక్తతలు
- పలుచోట్ల పరస్పర ఘర్షణలు
- దొంగ ఓట్ల ఆరోపణలతో పోలీసుల జోక్యం
- మహబూబ్‌నగర్‌లో మారిన గుర్తుల క్రమసంఖ్య
- ఆందోళన వ్యక్తం చేసిన అభ్యర్థులు
- ఎన్నికల అధికారుల తీరుపై ఎంపి ఆగ్రహం
- సంగారెడ్డిలో పోలీసుల తీరుపై జగ్గారెడ్డి ఆగ్రహం

12 లో

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**సాయంత్రం క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం**

**చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం**

**సైబరాబాద్‌లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు**

**ఎన్నికల తీరును పరిశీలించిన కమిషనర్ రమేశ్**



హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. తుది ఓటింగ్ శాతం రాత్రికి వెల్లడి కానుంది. ఎన్నికల బరిలో ఉన్నవారి అదృష్టం ఈనెల 13న తేలబోతుంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది.:ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ పక్రియ, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట టోకెన్లు జారీ చేసి ఓటింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్ మిగతా 12లో..

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

- వాణిజ్య ఒప్పందంతో అమెరికాకే లాభం
- ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ, హర్దీప్ పురిల ప్రస్తావన
- బడ్జెట్ చర్చలో రాహుల్ విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలపై గందరగోళం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు.

మిగతా 2లో..

## ఎప్‌స్టీన్ ఫైళ్లో అనిల్, హర్దీప్ పురీల పేర్లు

- కేంద్రం చర్యలకు వెనకాడుతోంది
- మీడియాతో రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): రాహుల్ పార్లమెంటు వెలుపుల విలేకరులతో మాట్లాడుతూ.. 'హర్దీప్ పూరీ, అనీల అంబానీల పేర్లతో ఉన్న ఎప్‌స్టీన్ ఫైళ్లు న్యాయశాఖ వద్ద ఉన్నాయి. అదానీపై కొనసాగుతున్న కేసులో ఇప్పటికే సమన్లు జారీ చేయబడ్డాయి. దీనిపై

మిగతా 2లో..



జన్నారంలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా బుధవారం ఆలయ సమీపంలోని తాటి చెట్టును 13 మంది గీతా కార్మికులకు ఎక్కి చెట్టు నుండి ఒకరి నుంచి ఒకరు కల్లు కుండను తీసి అమ్మవారికి సమర్పించారు. ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంది.

- జన్నారం, ప్రజాజ్యోతి.

## నరవణె పుస్తక వివాదం

**ప్రచురణ సంస్థ పెంగ్విన్‌కు నోటీసులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుందే నరవణెలి రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం విడుదలకు ముందే సామాజిక మాధ్యమాల్లో

మిగతా 2లో..

## మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

**జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

### జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్

### ప్రత్యేక కార్యదర్శిగా జయేశ్ రంజన్ బాధ్యతలు

**జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.**



హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా మిగతా 2లో..

## థాయి స్కూల్‌లో నరమేధం

**దుండగుడి కాల్పుల్లో 34మంది హతం**

**మృతుల్లో 22మంది చిన్నారులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): దక్షిణ థాయిలాండ్ లో ఘోరం జరిగింది. బుధవారం మధ్యాహ్నం సోంగ్ఖా హ్యాట్ హెయ్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఓ సాయుధుడు కాల్పులకు తెగబడ్డాడు. నిందితుడు జరిపిన కాల్పుల్లో 22మంది చిన్నారులు సహా 34మంది మరణించారు. చాలా మందిని అతను బందీలుగా

మిగతా 12లో..

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

**ఎక్స్ వేదికగా కేటీఆర్ తీవ్ర ఆరోపణలు**

హైదరాబాద్, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మిగతా 12లో..

## మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ సర్వీసులు

### శ్రీశైలం, వేములవాడ, ఏడుపాయలకు సర్వీసులు



హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో.. ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. మిగతా 2లో..

# సంపాదకీయం

## స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷– జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ధోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ పక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె అముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ అముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది.

# అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా



కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించిందని రాహుల్ గాంధీ అన్నారు.మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా.. ఎందుకు జైలులో పెట్టలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేడని నేను అడగాలనుకుంటున్నాను? దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది. అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు' అని అన్నారు. పరోక్షంగా రాహుల్ మోడీనుద్దేశించి వ్యాఖ్యానించారు. బ్జడెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్గ ÷ల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బ్జడెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

## ఎప్‌స్టీన్ ఫైళ్లో అనిల్, హర్దీప్ పురీల పేర్లు

మొదటిపేజీ తరువాయి..

గత 18 నెలలుగా భారత ప్రభుత్వం మాత్రం స్పందించలేదు. ఈ విషయంపై ప్రధానిపై ప్రత్యక్ష ఒత్తిడి ఉంది. ఇక్కడ ప్రధాన విషయం ఏమిటంటే డేటా పరంగా చూసినా..ఇప్పటివరకు రైతులు, ఇంధన భద్రత, రక్షణ పరంగా కూడా ఏ ప్రధానమంత్రి కూడా ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఇలా చేయలేదు అని అన్నారు. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం కింద కీలకమైన జాతీయ ప్రయోజనాలను ప్రధాని మోడీ వదులుకున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఆర్థిక సర్వేపై మాట్లాడుతూ..ప్రపంచ క్రమం అమెరికా ఆధిపత్యంలో ఉన్న ఏకధ్రువ వ్యవస్థ నుండి చైనా, రష్యాలు సవాలు చేసే బహుళ ధ్రువ వ్యవస్థ దిశగా పయనిస్తోందని అన్నారు. ఇంధనం, ఆర్థికరంగాలను ఈ ఒప్పందం దెబ్బతీస్తోందని అన్నారు. డాలర్ ఆధిపత్యం ఒత్తిడిలో ఉందని, ప్రపంచం అస్థిరత మరియు సంఘర్షణలోకి వెళుతోందని అన్నారు. కృత్రిమ మేథస్సు (ఎఐ) అంతర్జాతీయంగా పోటీకీ కేంద్ర బిందువుగా మారిందని అన్నారు. భారతదేశ సాఫ్ట్‌వేర్‌రంగాన్ని ఎఐ దెబ్బతీస్తోందని, ఇన్ఫోసిస్ మరియు ఇతర కంపెనీల్లో పెద్ద సంఖ్యలో ఇంజనీర్లను భర్తీ చేస్తోందని హెచ్చరించారు. భారతదేశ బలం, దాని 140 కోట్ల ప్రజలు ఉత్పత్తి చేసే డేటాలో ఉందని అన్నారు. అమెరికన్ వస్తువులు తమకు అనుకూలమైన నిబంధనలతో దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయని అన్నారు. భారతదేశ అమెరికా ఎగుమతులు 46 బిలియన్ డాలర్ల నుండి 146 బిలియన్ డాలర్లకు పెరగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే అమెరికా నుండి తగిన నిబద్ధత ఎందుకు లేదని ప్రశ్నించారు. గతంలో తాను హర్యానా, గురుగావ్‌లోని పరిశ్రమలను సందర్శించానని, టారిఫ్‌ల మార్పులు పరిశ్రమలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయని వాటి యజమానులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు.

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్‌ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి..

ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷–లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్‌ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ,



ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్, గోల్కొండ జోన్: గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహిదీపట్నం, మాసాబ్ ట్యాంక్. సికింద్రాబాద్ జోన్: కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట్, తార్నాక, మెట్టుగూడ ఉన్నాయి.


గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్ గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లకు ప్రత్యేక అధికారిగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ బాధ్యతలు స్వీకరించారు.

మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.

# మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

మొదటిపేజీ తరువాయి..

ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీటితోపాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు (మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార



నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది.

శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ వీసీ, ఎండీ శ్రీ వై నాగిరెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. గత శివరాత్రి కంటే ఈసారి 208 బస్సులను అదనంగా సంస్థ నడుపుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో (పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో) రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం.. మహిళలకు యథావిధిగా ఉచిత రవాణా సదుపాయం అమల్లో ఉంటుంది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను లిలిలి.బిణబసబిఇ-శిబీబ.తిని వెబ్‌సైట్లో బుక్ చేసుకోవచ్చని, మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 2 ల లో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా అన్ని పౌరపురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని తెలిపింది. అయితే సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవసరం లేదని నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. కొత్త నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నారు.ఇదిలా ఉంటే.. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చరణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి. స్వాతంత్ర్య పోరాట సమయంలో ముస్లింలీగ్ అభ్యంతరాల మేరకు.. ఆరు భాగాల్లోంచి ఎలాంటి మతపరమైన ప్రస్తావనా లేని తొలి రెండింటిని మాత్రమే కాంగ్రెస్ స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం వివాదంలేని తొలి రెండు భాగాలతో.. వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.

## మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

మొదటిపేజీ తరువాయి..

పక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఖీఆఅఒ) బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు .హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు పక్రియ ప్రారంభమైంది. భూయజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ పక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొత్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.

## నరవణె పుస్తక వివాదం

మొదటిపేజీ తరువాయి..

సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతుండటం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు తాజాగా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియాకు నోటీసులు పంపారు. ప్రచురితం కాని పుస్తకానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ వాటికి వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. నరవణెళి పుస్తకం చుట్టూ నెలకొన్న వివాదంపై పెంగ్విన్ సంస్థ 24 గంటల్లో రెండుసార్లు సామాజిక మాధ్యమాల్లో వివరణ ఇచ్చింది. ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని తొలుత పేర్కొంది. విడుదల కాబోతోన్న పుస్తకం, ప్రీ ఆర్డర్‌కు అందుబాటులో ఉన్న పుస్తకం, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని మార్కెట్లో అన్ని చోట్ల అందుబాటులోకి వచ్చినప్పుడే పబ్లిష్డ్‌గా పరిగణించాలని రెండోసారి వివరణలో పేర్కొంది. నరవణెళి పుస్తకానికి సంబంధించి వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రస్తావించడం వివాదానికి కారణమైంది. రాహుల్ చర్చలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుంటూ ఇంకా విడుదల కాని పుస్తకం గురించి ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. పుస్తకానికి రక్షణ శాఖ అనుమతి అవసరం. అయితే అనుమతి ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ గత వారం ఆ పుస్తకాన్ని పార్లమెంటు వెలుపల ప్రదర్శించడంతో వివాదం ముదిరింది. అయితే పెంగ్విన్ సంస్థ ఇచ్చి ప్రకటనను నరవణెళి సమర్థించారు. 'ఇదే ఆ పుస్తకం స్థితి' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## నేడు శ్రీ శబరిమాత ద్వితీయ వార్షికోత్సవం



**మామడ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో గల శ్రీ శబరిమాత ఆశ్రమంలో ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమమాలు నిర్వహించనున్నట్లు అమ్మవారి ఉపాసకులు శ్రీ బాల యోగి స్వామి తెలియజేశారు. శబరిమాత ఆశ్రమ ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుటకు భక్తులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. పొన్కల్ గ్రామంలో కొలువైయున్న శ్రీ శబరిమాత భక్తులకు కోరిన కోరికలకు తీర్చే కొంగు బంగారంగా ఇక్కడ అమ్మవారు వీరాజిల్లుతుంది. గ్రామస్తులు, భక్తులు చేపట్టే భజన కీర్తనలతో గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించబోతున్నామని శబరిమాత ఆశ్రమ శిష్యులు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లాలని అధిక సంఖ్యలో పాల్గొనాలని శబరిమాత భక్తులు పిలుపునిచ్చారు.

## సింగరేణి నూతన సీఎండీగా జ్యోతిబుద్ధ ప్రకాశ్ బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల, 11, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** సింగరేణి కొలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా డా.జ్యోతిబుద్ధ ప్రకాశ్ బాధ్యతలు స్వీకరిం చారు. 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన, ఇంతవరకు పెదపల్లి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. సింగరేణి డెవలప్‌మెంట్ కమిషనర్ (ఎస్‌సీడీ)గా కూడా సేవలందించిన డా.జ్యోతిబుద్ధ ప్రకాశ్‌కు సింగరేణి సంస్థ పనితీరు, సమస్యలపై విస్తృత అనుభవం ఉంది. గతంలో సీఎండీగా పనిచేసిన ఫుల్ అడిషనల్ చార్జ్ నిర్వర్తిస్తున్న కృష్ణ భాస్కర్ నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి సంస్థను మరింత లాభాల బాటలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని డా. జ్యోతిబుద్ధ ప్రకాశ్ అన్నారు. కార్మికుల సంక్షేమం, ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగంతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. కొత్త సీఎండీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సింగరేణి సంస్థలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయని ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అయినా, పరిపాలన సేవల్లో సమర్థంగా గుర్తింపు పొందారు. కొంతకాలంగా సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీ లేకపోవడంతో పరిపాలన, బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీని నియమించడం అత్యవసరమని బొగ్గు ఉత్పత్తి, ఆర్థిక నిర్వహణ, సంస్థాగత నిర్ణయాల్లో సమర్థత కలిగిన వ్యక్తిని ఎంపిక చేయాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## సింగరేణిలో కూడా మోగనున్న సమ్మె సైరన్.....!!!

- నేడు లేబర్ కోడ్స్ రద్దు కోసం డిమాండ్‌తో దేశవ్యాప్త సమ్మె
- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఐక్య ఉద్యమం




**మంచిర్యాల, 11, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక విధానాలకు నిరసనగా, 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు (ఫిబ్రవరి 12) దేశవ్యాప్తంగా నిరసన సమ్మె నిర్వహించనున్నట్లు అన్ని కార్మిక సంఘాల ఐక్య వేదిక ప్రకటించింది. కోట్లాది కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమ హక్కులను కాలరాస్తూ, యజమానులకు మాత్రమే లాభం చేకూరేలా కొత్త లేబర్ కోడ్స్ రూపొందించారని, వీటి అమలుతో ఉద్యోగ భద్రత పూర్తిగా దెబ్బతింటుందని కార్మిక సంఘాలు ఆరోపించాయి. శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ విధానం విస్తరిస్తూ, కార్మికులను అసురక్షిత స్థితిలోకి నెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించాయి.

**ప్రజారంగ సంస్థల ప్రైవేటీకరణకు లేబర్ కోడ్స్ దారి....** సింగరేణి వంటి ప్రజా రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు నడిపించే పథకంలో భాగంగానే ఈ లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సంఘాల నాయకులు హెచ్చరించారు. దీని వల్ల బొగ్గు కార్మికుల జీవన భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, పెన్షన్, బోనస్, ఈఎస్ఐ, ఈపీఎఫ్ వంటి మౌలిక హక్కులు నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**చరిత్రాత్మక కార్మిక చట్టాల పరిరక్షణ డిమాండ్ :** సమ్మెలో భాగంగా 1926 ట్రేడ్ యూనియన్ చట్టం, 1947 ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్, 1948 కనీస వేతనాల చట్టం, 1965 బోనస్ చట్టం, 1948 ఈఎస్ఐ చట్టం, 1952 ఈపీఎఫ్ చట్టం సహా మొత్తం 11 కీలక కార్మిక చట్టాలను రక్షించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి...

**29 కార్మిక చట్టాల రద్దుతో కార్మిక హక్కులకు గండి....** ఇప్పటికే దేశంలో కార్మికుల హక్కులను కాపాడే కీలకమైన 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంపై కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 1961 నుంచి 1996 వరకు వివిధ రంగాల కార్మికుల సంక్షేమం కోసం అమలులోకి వచ్చిన చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేయడం ద్వారా కార్మిక వర్గాన్ని అసురక్షిత స్థితిలోకి నెట్టారని నేతలు ఆరోపించారు. రద్దైన చట్టాల్లో 1972 గ్రాట్యుటీ చట్టం, 1948 ఫ్యాక్టరీల చట్టం, 1951 ప్లాంటేషన్ కార్మికుల చట్టం, 1952 గనుల కార్మికుల చట్టం, జర్నలిస్టుల హక్కుల చట్టాలు (1955, 1958), 1961 మోటారు రవాణా కార్మికుల చట్టం, 1970 కాంట్రాక్ట్ కార్మికుల నియంత్రణ చట్టం, 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం, 1986 బాల కార్మిక నియంత్రణ చట్టం, 1996 భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టంతో మొత్తం 29 చట్టాలు ఉన్నాయి. ఈ చట్టాల రద్దుతో ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ హక్కు, పని ప్రదేశ భద్రత, సంక్షేమ నిధులు, కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ వంటి మౌలిక హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని సంఘాలు హెచ్చరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 12 కోట్లకుపైగా కార్మికులు ఈ నిర్ణయాలతో నేరుగా ప్రభావితమవుతారని తెలిపారు.

**సింగరేణిలో సమ్మె తప్పదా.......? :** దేశవ్యాప్త సమ్మెకు హెచ్ఎంఎస్, టీఎస్‌యూఎస్, ఏఐఎఫ్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఎస్‌జీకేఎస్ వంటి కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. సింగరేణిలోనూ సమ్మె తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ, ప్రాతినిధ్య గుర్తింపు సంఘం ఐఎన్‌టీయూసీ, పాత గుర్తింపు సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సహా అన్ని ప్రధాన సంఘాలు కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. ఒక్క బీఎంఎస్ కార్మిక సంఘం తప్ప మిగతా అన్ని సంఘాలు ఈ దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడంతో, సింగరేణిలో కూడా సమ్మె జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి మేనేజ్‌మెంట్ స్పందిస్తూ, “సింగరేణి ఒక కీలక ప్రజా రంగ సంస్థ. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ రంగానికి నిరంతర సరఫరా ఎంతో అవసరం. సమ్మె వల్ల రాష్ట్ర, దేశ ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉంది” అని పేర్కొంది. కార్మికుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని, శాంతియుత వాతావరణంలో విధులు నిర్వహించాలని కార్మికులను కోరింది. ఇక మేనేజ్‌మెంట్ ప్రకారం, కార్మిక సంక్షేమానికి సంబంధించి అమలులో ఉన్న చట్టాలు, ఒప్పందాలను గౌరవిస్తూనే సంస్థ ముందుకు సాగుతోందని, కార్మిక భద్రత, వేతనాలు, సంక్షేమంపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. దీనిపై కార్మిక సంఘాలు స్పందిస్తూ, “చర్చల పేరుతో హక్కుల కోతను అంగీకరించలేం. లేబర్ కోడ్స్ రద్దు వరకు ఉద్యమం కొనసాగుతుంది” అని స్పష్టం చేశాయి. దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగానే సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపాయి. సమ్మె జరిగితే సింగరేణిపై ప్రభావం?.. దేశవ్యాప్త సమ్మెకు బీఎంఎస్ సంఘం తప్ప మిగతా అన్ని సంఘాలు మద్దతు ప్రకటించడంతో, సింగరేణిలో ఉత్పత్తి, రవాణాపై ప్రభావం పడే అవకాశాలపై చర్చ కొనసాగుతోంది. సమ్మె రోజు పరిస్థితులు ఎలా ఉంటాయన్న దానిపై కార్మిక వర్గంతో పాటు అధికారులు కూడా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

**ఖానాపూర్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**





**ఖానాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన 6వ వార్డు , జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, స్వయంగా సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పోలింగ్ అధికారులతో, సిబ్బందితో మాట్లాడి అక్కడున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ ఎన్నికల వేళ భద్రతా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి, నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు నిర్మల్ పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు , అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్), ఇన్స్పెక్టర్ అజయ్, ఎస్ఐ రాహుల్ ఉన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో 74,83 శాతం పోలింగ్

- 12 వార్డుల్లో చిరు ఘర్షణలతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు





**ఖానాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికలు బుధవారం ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ సరళి ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు ఉత్కంఠగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 12 వార్డులకు గాను 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పోలీసుల భారీ బందోబస్తులో ఓటింగ్ నిర్వహించారు అక్కడక్కడ చిరు ఘర్షణలో తప్ప చోటు చేసుకోలేదు ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అడిషనల్ ఎస్పీ ఉపాంద్రారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించగా సిఐ అజయ్ కుమార్‌తో పాటు ఖానాపూర్ సర్కిల్‌లోని నలుగురు ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ హనుమాండ్లు సాయికుమార్ సాయి కిరణ్ పాటు సుమారు 200పోలి సులతో బందోబస్తు ఏర్పాటు చేశారు 6 11 12లతో పాటు 4 వార్డులో తీవ్ర ఉత్కంఠ గా ఓటింగ్ సాగింది 5,6 వార్డుల్లో సమయ ముగిశాక వచ్చారని ఎన్నికల సిబ్బంది బయటకు పంపడంతో కొద్దిపాటి ఘర్షణ బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలతో జరుగగా అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి రంగంలోకి దిగి సద్ద మణిగేలా చర్యలు తీసుకున్నారు 17వేల పైచిలుకు ఓట్లు గల మున్సిపాలిలో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ సమయం ముగిసే సరికి 74,83శాతం పోలింగ్ కాగా 13వేల 240 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇందులో 6,వెల 12 ఓట్లు మహిళల 7వెల 228 ఓట్లు వినియోగించుకున్నారని మున్సిపల్ కమిషనర్ ఎన్నికల ఇంచార్జ్ సుందర్ సింగ్ తెలిపారు ఎన్నికల ప్రక్రియ లో ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో బి రమకాంత్ తాసిల్దార్ సుజాత రెడ్డిలు పర్యవేక్షించారు ఓటింగ్ ముగిసిన అంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లకు సీల్ వేసి పోలీసుల బొంద బస్సుతో నిర్మల్ జిల్లా కేంద్రానికి బాక్సులను తరలించారు. ఎన్నికలు సజావుగా ముగియడంతో ఇటు పోలీసులు ఆటో మున్సిపల్ రెవెన్యూ మండల పరిషత్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# మంచిర్యాలలో మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

**ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియపై ఆరా**





**మంచిర్యాల, 11, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీపీసీలోనీ ప్రభుత్వ హైస్కూల్, టీటీఎస్, మంచిర్యాల పట్టణంలోని ఆర్బీహెచ్‌వీ, క్రిస్ట్ స్కూల్ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రతాచర్యలు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం కల్పించిన ప్రత్యేక సదుపాయాలను కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా కొనసాగు తోందా అనే అంశంపై కమిషనర్ ప్రత్యక్షంగా ఆరా తీసి, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఓటర్లతో కూడా మాట్లాడి,ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రతల కోసం పూర్తి స్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు,ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు,ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వేగంగా జారీ చేయడంలో హరిపచౌరీ ముందంజలో నిలిచి ఆదర్శంగా నిలిచారు

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
- సీఎంపీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీకి ఘన సన్మానం



**మంచిర్యాల, 11, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి ):** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) గోదావరి ఖని కార్యాలయంలో ఈ నెలాఖరులో పదవీ విరమణ పొందనున్న ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన పెన్షన్, జీవిత భాగస్వామికి లభించే వితంతు పెన్షన్, రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వేగంగా జారీ చేయడంలో హరి పచౌరీ ముందంజలో నిలిచి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పెన్షన్ నిలిచిన సందర్భాల్లో కారణాలను రిటైర్డ్ ఉద్యోగులకు వివరించడం, ఎస్‌బీఐ నోడల్ బ్యాంక్ (ధన్‌బాద్)తో సంప్రదించి పెన్షన్ జారీకి చొరవ చూపడం ద్వారా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సి.కేర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ సేవలను ప్రవేశపెట్టడం, ప్రయాస్ కార్యక్రమాలు నిర్వహించడం, సింగరేణి అన్ని ప్రాంతాల్లో పర్యటించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపులు ఏర్పాటు చేయడం ద్వారా జీవన్ ప్రమాణ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారని తెలిపారు. కనీస పెన్షన్‌ను రూ.350 నుంచి రూ.1000కు పెంచే దిశగా సింగరేణిలో అమలు చేయడానికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. పెండింగ్ సమస్యలపై సంప్రదించిన వెంటనే సలహాలు అందించడం ఆయన ప్రత్యేకతగా అన్నారు. ప్రతి ఉద్యోగి విరమణ అనివార్యమని, హరి పచౌరీ శేషజీవితం ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని అధికారులను, సిబ్బందిని కోరారు. అంతకుముందు హరి పచౌరీ మాట్లాడుతూ, “ఈ జీవితం నాకు ఎంతో నేర్పింది. కోల్ పెన్షనర్ల కోసం నా జీవితం అంకితం చేశాను” అంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కె. గోవర్ధన్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న, రిటైర్డ్ ఉద్యోగులు టి. కమలాకర్ రావు, ఎల్. సత్యనారాయణ, కృష్ణా రెడ్డి, అలాగే సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది రమేష్ కుమార్, మనోహర్, శ్యాము, చక్రవర్తి, రవికుమార్, అనిత,లక్ష్మి కామేశ్వర్ రావు ,వరప్రసాద్ చక్రవర్తి ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టేకు చెట్లు నరికిన వ్యక్తిపై కేసు






**నేరడిగొండ ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ మరియు ఉట్నూర్ అటవీ మండల అధికారి అరవింద్ ఆదేశాల మేరకు నేరడిగొండ మండలంలోని నాగ మల్యాల గ్రామానికి చెందిన కనక రమేష్ టేకు చెట్లు నరికిన అభియోగంపై అటవీ అధికారులు కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ విధించి. జైలుకు పంపినారని సిరిచెల్మా అటవీ క్షేత్ర అధికారి నాగవత్ స్వామి తెలిపినారు. అటవీ అధికారులు మాట్లాడుతూ, అక్రమంగా టేకు చెట్లు నరకరాదు.అని ఇతర ఏ చెట్లను కూడా అటవీ అధికారుల అనుమతి లేని చెట్లను నరికినచో కేసు నమోదు చేయబడును అని అటవీ అధికారులు తెలిపారు. ఇందులో లఖన్ సింగ్ డిఆర్ఓ, సచిన్ ఎఫ్ బి ఓ, మరియు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి

**అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న**



**లోకేశ్వరం ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి సమస్య రాకుండా పటిష్ట చర్యలు చేపడతామని సర్పంచ్ దడిగే జయలలిత అన్నారు బుధవారం రోజున ఆమె అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు తొందరగా పూర్తి చేయాలని రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని ఆమె అన్నారు పెండింగ్ బిల్లులు అందరి ఆమోదంతోనే ముందుకెళ్తామని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్ వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి రాజు కరోబార్ సతీష్ గ్రామ అభివృద్ధి కోశాధికారి సాయి రెడ్డి నాయకులు తోట గంగాధర్ జడల భోజన్న అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఐప్వా జిల్లా కన్వీనర్ లక్ష్మి**



**సోన్, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి) :** బుధవారం సోన్ మండల కేంద్రంలో విలేకర్ సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) జిల్లా కన్వీనర్ మెంగ లక్ష్మి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల చట్టాలను, హక్కులను కాలరాస్తున్నాయని ఆమె విమర్శించారు. కనీస వేతనాలు లేకుండా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే కార్మిక చట్టాలను సవరించి లేబర్ కోడ్స్ ను తీసుకు వచ్చారని ఆమె అన్నారు. ఉత్పత్తిలో పురుషులతోపాటు మహిళల పాత్ర కీలకమైందని, సమాజ అభివృద్ధిలో మహిళలు ముందున్నారని లక్ష్మి తెలిపారు. లేబర్ కోడ్స్ అమలు అయితే మహిళలకు భద్రత ఉండదని, కార్మిక సంక్షేమం భద్రత కనీస వేతనాలు అమలుకావని, కార్మికుల పాలిట శాపంగా మారిన లేబర్ కోడ్స్‌ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కుట్రపూరితంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని మార్చిందని, విబి రామ్ జి పేరుతో తీసుకువచ్చిన బిల్లు అత్యంత ప్రమాదకరమైందని, కూలీల ఉపాధిని లాక్కునే దీనిని తిరస్కరించాలని, కార్మికుల హక్కుల కోసం, కనీస వేతనాల కోసం, భద్రత కోసం, సంక్షేమం కోసం మహిళా లోకం పెద్ద ఎత్తున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): గద్వాల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 03 పిజెపి కాలనీ,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని



నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు.ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు.అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.దివ్యాంగులు,వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు.ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లో అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత - ఎస్పీ జానకి ప్రత్యక్ష తనిఖీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి బందోబస్తును సమీక్షించారు. టీచర్స్ కాలనీ బ్రిలియంట్ స్కూల్, ఠాగూర్ స్కూల్, గాంధీ రోడ్ స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ, భద్రతా చర్యలు, విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని



అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. సీఐలు, డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయని, అదనంగా రూట్ మొబైల్ బృందాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాయని వివరించారు.

ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ జానకి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండి భద్రత కల్పిస్తారని స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యం... యువత తప్పనిసరిగా ఓటు వేయాలి

### - కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన జితేందర్ రెడ్డి, మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 44వ డివిజన్ పంచాయితీరాజ్ కాలనీలో ఏర్పాటు చేసిన 200వ పోలింగ్ బూత్‌లో ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పోలింగ్ కేంద్రానికి ఉదయం చేరుకున్న వారు క్యూలో నిలబడి సాధారణ ఓటర్లలాగే తమ ఓటు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు వేసి తన బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే మంచి పాలన సాధ్యమవుతుందని, అభివృద్ధి దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఓటు ద్వారానే వస్తుందని తెలిపారు.

పోలింగ్ కేంద్రం వద్ద ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండగా, పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

## అంబులెన్స్ లోనే సురక్షిత ప్రసవం.

### 108 సిబ్బంది అప్రమత్తతతో తల్లి శిశువు క్షేమం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ సిబ్బంది చూపిన అప్రమత్తత నైపుణ్యంతో యాపర్ల గ్రామానికి చెందిన భూమిక పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ 108 అంబులెన్స్ కి ఫోన్ కాల్ చేసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు.



ఆసుపత్రికి వెళుతున్న సమయంలో పురిటి నొప్పులు మరింత ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే ప్రసవం నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడింది అని ఈఎంటీ రాములు అన్నారు. ఈఎంటి రాములు మరియు డ్రైవర్ మైనుద్దీన్ ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అంబులెన్స్ లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలతో చాకచక్యంగా సురక్షిత ప్రసవం నిర్వహించారు అనంతరం తల్లి నవజాత శిశువుకు జన్మనిచ్చారు అవసరమైన ప్రాథమిక వైద్యం అందించి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు ప్రస్తుతం తల్లి శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారు అని వారు అన్నారు 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను జిల్లా మేనేజర్ మోహన్ బాబు అభినందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణ రక్షణలో 108 సేవలు కీలకపాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు

## ‘మా యాపారం... మా ఇష్టం’ అంటున్న కార్పొరేట్లు - ఓటు హక్కుకే తాళం వేస్తే ప్రజాస్వామ్యం ఎక్కడ?

-ఐదు నిమిషాల ఓటుకూ సెలవు లేదట.!...
-నిద్రావస్థలో లేబర్ శాఖ ... కలెక్టర్ జోక్యంతో దుకాణాల మూసివేత
- ప్రజాస్వామ్యంపై లాభాల కత్తి - ‘ధనార్జనే మా ధర్మం’ అన్నట్టున్న మాల్స్ వ్యవహారం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో) : “డబ్బున్నోడికి దండం... చట్టానికి చిత్తు” అన్న సామెతను నిజం చేస్తున్నట్టుగా జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ షాపింగ్ మాల్స్ ప్రవర్తిస్తున్న తీరు, మీన వేషాలు వేస్తూన్న జిల్లా అధికారుల తీరు ఆందోళన కలిగిస్తోంది. కోట్లలో పెట్టుబడులు పెట్టి, వందలాది ఉద్యోగులను పని పెట్టుకుని వ్యాపారాలు చేసుకునే మాల్స్‌కు దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు అన్నవి లెక్కలో లేనట్టుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని చెన్నయ్ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, సీ ఎం అర్ షాపింగ్ మాల్స్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల ఓటింగ్ రోజున కార్మికులకు కనీసం ఓటు వేయడానికి సమయం ఇవ్వాలన్న ప్రాథమిక నైతికత విలువలు కూడా పాటించకుండా “ఐదు నిమిషాల ఓటు కోసం రోజు మొత్తం సెలవు ఇస్తామా..?” అంటూ యజమానులు బహిరంగంగా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచినట్టుగా వుంది ...“మా యాపారం... మా ఇష్టం” అనే దుందుడుకు ధోరణితో సిఎంఆర్, సౌత్ ఇండియా, చెన్నై వంటి ప్రముఖ మాల్స్



వ్యవహరించడం చూసి “పెద్దల మాటే చట్టం, పేదల ఓటే వృధా” అన్న భావన కలిగేలా ఉంది.

లేబర్ శాఖ మీన వేషాలు

ఇలాంటి సందర్భాల్లో ముందుండి చర్యలు తీసుకోవాల్సిన లేబర్ కమిషనర్ మాత్రం “365 రోజులు షాపులు తెరవడానికి అనుమతి ఉంది” అంటూ నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం మరింత ఆశ్చర్యానికి గురి చేసింది. చట్టం చేతిలో ఉన్నవారే ఇలా చేతులెత్తేస్తే



కార్మికుల హక్కులు ఎవరికి అప్పగించాలి? “పులి ఉండగా మేకల కాపరి నిద్రపోయినట్టే” అన్నట్లుగా ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల చట్టం ప్రకారం ప్రతి ఉద్యోగికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం యజమానుల బాధ్యత. అది చట్టపరమైన కర్తవ్యం. అయినా కూడా సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయా.? లేక మామూళ్ల మత్తులో జోగుతూ.. వున్నరా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కలెక్టర్ జోక్యం – చివరి నిమిషం చర్య.!

సోషల్ మీడియాలో విషయం వైరల్ కావడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ను పంపించి షాపులను మూయించడం జరిగింది. లేదంటే కార్మికుల ఓటు హక్కు పూర్తిగా దెబ్బతినేదే. “చెయ్యి కాలాక ఆకులు పట్టుకున్నట్లు” చివరి నిమిషంలో చర్యలు తీసుకోవాల్సి రావడం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాలనా వ్యవస్థ వైఫల్యానికే నిదర్శనంగా నిలిచింది అని చెప్పవచ్చు.

లాభాల కోసం ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టే ధోరణి ప్రమాదకరం. ఉద్యోగుల ఓటు హక్కును అడ్డుకోవడం అంటే దేశ రాజ్యాంగాన్ని అవమానించడం. “రాజ్యాంగం మీద కాలు పెట్టి వ్యాపారం చేస్తే అది వ్యాపారం కాదు... దౌర్జన్యం” అన్న సంగతి గుర్తుంచుకోవాలి.

లేబర్ శాఖ నిర్లక్ష్యంపై ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే రేపు ప్రతి సంస్థ “మా ఇష్టం” అంటూ చట్టాన్ని తుంచేస్తే ప్రజాస్వామ్యం కాగితం మీదే మిగిలిపోతుంది. ప్రజాస్వామ్యం నిలవాలంటే ఓటు హక్కు పవిత్రం కావాలి...

కార్మికుడి ఓటు నిలిస్తేనే దేశం నిలుస్తుంది.

## భూత్పూర్‌లో పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన కలెక్టర్ - ప్రశాంత వాతావరణంలో ఓటింగ్

### - పోలింగ్ కేంద్రాల తనిఖీ... ఏర్పాట్లపై అధికారులకు సూచనలు... ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలంటూ ఆదేశాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు



జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ క్రమంలో భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం స్వయంగా సందర్శించి పోలింగ్ నిర్వహణను పరిశీలించారు. మొదటగా వార్డు నంబర్ 9లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఓటింగ్ ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డు నంబర్ 10లోని ఉర్దూ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న పోలింగ్‌ను సమీక్షించి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమిస్తాపూర్ ప్రాంతంలోని వార్డు నంబర్ 06 ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, అలాగే వార్డులు 05, 06 పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను కూడా సందర్శించి పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు.

తాగునీరు, కూర్చునే సదుపాయం, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా బందోబస్తును పటిష్టంగా ఉంచాలని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతుండటంతో అధికారులు, సిబ్బందిని అభినందించారు.

## ‘డబ్బులు-మందులతో ఎన్నికల దందా’ - అధికార పార్టీపై శ్రీనివాస్ గౌడ్ ఘాటైన ఆరోపణలు

### - గీతం పాఠశాలలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగం... ప్రతిపక్షాల వేధింపులు, పోలీసుల సహకారంతో డబ్బుల పంపిణీ అంటూ విమర్శలు... “బీఆర్‌ఎస్‌నే భయపడుతున్నారు” అని వ్యాఖ్య

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ యంత్రాంగాన్ని అడ్డంగా వాడుకుని డబ్బులు,





మందులు ఏరులై పారించిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జిల్లా కేంద్రంలోని గీతం పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ఘాటుగా స్పందించారు. “ఇది ఎన్నికలా... లేక అధికార పార్టీ అధికార ప్రదర్శననా..?” అని ప్రశ్నించిన ఆయన, ప్రతి నియోజకవర్గానికి నిధులు తెచ్చి ఓటర్లను ప్రభావితం చేయడానికి పెద్ద ఎత్తున డబ్బుల పంపిణీ జరిగిందన్నారు. కొన్నిచోట్ల పోలీసుల సమక్షంలోనే డబ్బులు పంచారని, గతంలో పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా పనిచేసేదని, ఇప్పుడు మాత్రం కళ్లెదుటే అక్రమాలు జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటోందని మండిపడ్డారు.ప్రతిపక్ష అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తున్నారని, అధికార దుర్వినియోగం స్పష్టంగా కనిపిస్తున్నా ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణలో కూడా లోపాలు ఉన్నాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌ను ఎదుర్కోవడానికి బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలు పైకి తగువులు పడుతున్నట్టు నటిస్తూ, లోపల మాత్రం కలిసిపని చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. “బీఆర్ఎస్ పార్టీకి ఉనికి లేదని చెప్పేవాళ్లు... మమ్మల్ని చూసి ఎందుకు భయపడుతున్నారు?” అంటూ సవాల్ విసిరారు. రాబోయే ప్రభుత్వం తమదేనని, మున్సిపాలిటీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను రిఫరెండంలా నిర్వహించాలని డిమాండ్ చేశారు. “మేము ఒంటరిగానే పోటీ చేస్తున్నాం... అయినా సగానికి పైగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం” అంటూ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ ఈ ఆరోపణలు జిల్లాలో రాజకీయ వేడిని మరింత పెంచాయి.

## రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం మంత్రి జూపల్లి

### కొల్లాపూర్ మునిసిపాలిటీ లో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల భాగంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తమ ఓటు హక్కును మునిసిపాలిటీలోని 14వ వార్డు లో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడానికి బూతులోకి ఓటు వేసిన తర్వాత అక్కడ ఉన్న ఎన్నికల ఏజెంట్కు కరచాలనం చేస్తూ వారితో మాట్లాడారు మంత్రి ఓటు వేసిన తర్వాత బయటికి వచ్చి చేతి వేళ్లకు ఇంకు ఉన్న వేళలో విలేకరులకు చూపిస్తూ తమ



ఓటును వినియోగించుకున్నానని చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని 70 నుంచి 75% మున్సిపల్ స్థానాలను తైవాసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 18 నుండి 19 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం



చేసుకుంటుందని వివరించారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించిన మారేపల్లి సురేందర్ రెడ్డి - ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యమివ్వాలని పిలుపు

### - 25వ డివిజన్ భగీరథ కాలనీలో ఓటింగ్... ప్రతి ఓటు విలువైనదే అంటూ ప్రజలకు సందేశం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 25వ డివిజన్ భగీరథ కాలనీలో మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్‌ఆర్) కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఓటు వేసిన ఆయన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు కేవలం హక్కే కాకుండా బాధ్యత కూడా అని పేర్కొన్నారు. స్థానికులు, కార్యకర్తలు ఆయనను ఆత్మీయంగా పలకరించగా, ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. భగీరథ కాలనీలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.



## అనాధ శవానికి అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్న ఇటిక్యాల కానిస్టేబుల్ మహేష్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 11: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలోనున్న ఎన్ హెచ్ 44 హైవే బస్ స్టాప్ లో గుర్తుతెలియని అనాధ అడ మనిషి చనిపోయిన విషయం పరిశుద్ధ కార్మికులు గ్రామ సర్పంచ్ కు సమాచారం ఇవ్వగా అట్టి సమాచారం ఇటిక్యాల ఎస్ ఐ.కె.రవి కి తెలపగా



అట్టి విషయం ఎస్ఐ.కానిస్టేబుల్ మహేష్ కి తెలపడంతో వెంటనే అక్కడికి చేరుకొని గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు తిరుమల్,కృష్ణయ్యలను పిలిచి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి స్మశానంలో అంత్యక్రియలు చేసి మనవత్వం చాటుకున కానిస్టేబుల్ మహేష్ మాట్లాడుతూ..ఈమె గత 6 నెలలుగా ఎర్రవల్లిలో బస్ సెల్టర్ లో పడుకునేదని స్థానికులు తెలిపారు అని తెలపడం జరిగింది.ఈకార్యక్రమంలో సర్పంచ్ అనిత కృష్ణసాగర్ గ్రామ పెద్దలు ధర్మారెడ్డి,చికెన్ భాష,దశరథం సాగర్,శివ ఇటిక్యాల పోలీస్ కానిస్టేబుల్ మహేష్, తదితరులు ఉన్నారు.

## పెద్దాపూర్ గ్రామంలో ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణానికి భూమి పూజ - గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ

వెల్దండ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 11 : పెద్దాపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణనికి గ్రామ సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ, ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారిలు బుధవారం నాడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి, నిర్ణయఅధికారం కేంద్రలుగా ఎదగాలి అనే ఉదేశ్యంతో



ప్రభుత్వం ఈ భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల ఏ ఇ సురేందర్ రెడ్డి, వెల్దండ ఏపీఎం, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ వార్డు సభ్యులు పల్లం శ్రీధర్ గౌడ్, కాటిక అంజయ్య, మాడుగుల నిరంజన్, మమత అనిల్ కుమార్, తిరుపతి నాయక్, రజిని జన్య నాయక్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, కాయతి యాదవ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సంజీవ రెడ్డి, లింగ రెడ్డి, నర్సిరెడ్డి, పసుపుల రాఘవులు, కాగుల అయ్యన్న, శ్రీను నాయక్, పి సుధాకర్, అంజయ్య, ఆనందం, రవి నాయక్, మహిళా సంఘము సభ్యులు జంగమ్మ, పద్మ, ధనమ్మ, ప్రేమలత, లక్ష్మమ్మ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మునిసిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో

### ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు దంపతులతో కలిసి ఓట్లు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మునిసిపల్ ఎన్నికల ఓటు వినియోగించడానికి 16వ వార్డు పరిధిలో ఉన్న యుపిఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో





మాజీ శాసనసభ్యులు దంపతులు తో కలిసి తమ ఓట్లను వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 19 వార్డులలో ఉన్న ఓటర్లు తమ ఓటును భారత ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగబద్ధంగా వినియోగించుకోడానికి పోలింగ్ కేంద్రానికి వెళుతుంటే ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికార పార్టీ శ్రేణులు.బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే అంతవరకు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు ప్రజల సమస్యలను పరిష్కారం ప్రజలకు అందే వరకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల ముందుంటుందని మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు వివరించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- ఓటు హక్కును వినియోగించుకున్న మహిళలు..
- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్..




**పరకాల, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ ఎన్నికలలో 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో బుధవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లతో ఎటువంటి అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులకు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో పోలింగ్ శాతం 80.58% వరకు జరిగినట్లు అధికారులు తెలియజేశారు. అనంతరం ఎన్నికల అధికారులు బ్యాలెట్ బాక్స్ లను సీల్ వేసి గణపతి డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : రమేష్ గౌడ్



**నర్సంపేట ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి) :** నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు గోడిశాల శ్రీనివాస్ గౌడ్ రోజువారి వృత్తిలో భాగంగా తాడు చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారీ క్రిందికిపడడం వల్ల రెండు కాళ్లకు,తలకు,నడుము భాగం తీవ్ర గాయలయినవి. వెంటనే ఇది గమనించిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు వరంగల్ జిల్లా లోని ఎంజిఎం హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బుధవారం నాడు పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా, బీసీ కార్పొరేషన్ నుండి వచ్చే హాస్పిటల్ ఖర్చులు శ్రీనివాస్ గౌడ్ కు వచ్చే విధంగా చేసి మిమ్ములను ఆదుకుంటామని భరోసా ధైర్యం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింత రాజు గౌడ్, గోడిశాల సంపత్ గౌడ్, గోడిశాల సతీష్ గౌడ్, వేముల విజయ్ గౌడ్, మర్ద సతీష్ గౌడ్, గోడిశాల రాంబాబు గౌడ్, కక్కెర్ల సూరయ్య గౌడ్, గోడిశాల అశోక్ గౌడ్, గాదెగోని శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి నాయకులు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన చెనిగల కొమురెల్లి (80) బుధవారం మరణించగా, మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్ సూచనల మేరకు స్థానిక నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్, గ్రామ వార్డు సభ్యులు ఎలికట్టె చిన్నరాజు, చెవ్వల్ల సమత, కొండ్రాతి సునీత, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మానుక మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నేతలు కొమురెల్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఎంపిఎస్ అధ్యక్షుడు గారే వెంకటేష్



**రాయపర్తి, ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన తెలంగాణ కార్మిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకటసాయిలు కూతురు శ్రావణి - డేవిడ్ ల వివాహ వేడుకలో బుధవారం తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గారే వెంకటేష్ మాదిగ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐత సాయిలు, గారే శ్రీనివాస్,ఆకులపల్లి రవి, గారే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రచార రథాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో బాల్యవివాహాలు జరిగితే సమాచారం అందించాలని, బాలికల పుట్టిన తేదీలు మార్చి పెళ్లిళ్లు చేస్తే సహించేది లేదని అన్నారు. చట్టా రీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. సమాజంలో ఆడపిల్లలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు బాలికల చదువు, ఆరోగ్యం, శారీరక - మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యోగిత, షేర్ ఎన్జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ శిరీష, వరంగల్ సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సిడబ్ల్యుసి సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి, తదితరులు ఉన్నారు.

## హింగే భాస్కర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ మిత్రులు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగే భాస్కర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగింది. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మండలంలో రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రైతు సంక్షేమం సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ రైతు సమాజానికి ఎంతో మేలు రైతుల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా మీరు సామార్ధవంతంగా రైతుల వెన్నంటే ఉండి రైతులకు సామన్యాయంగా మేలు జరిగే విధంగా పోరాడి రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్న హింగే భాస్కర్ జన్మదిన శుభాకాంక్షలు మీరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో మరెన్నో ఇలాంటి పుట్టినరోజు శుభాకాంక్షలు జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సుకినే సంతాజి, ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీరామోజు సతీష్ చారి, చిర్ర ఉదయ చందర్, ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి నల్ల రాజిరెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు బొంకూరి వంశీ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కందుకూరి మహేష్ చారి, మిత్రుడు అల్లకొండ రాజు, కానిస్టేబుల్ బక్కయ్య, సీనియర్ కాంగ్రెస్ నేత బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాక రమేష్, బొంకురి కార్తీక్, ఆర్టీసీ డ్రైవర్ గుడెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో మానవత్వం

### అప్రమత్త స్పందనతో పోలింగ్ సిబ్బంది ప్రాణరక్షణ



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా మానవత్వానికి నిదర్శనమైన ఘటన చోటుచేసుకుంది. గూబ్బేడీ తండా పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ మధుసూదన్ అకస్మాత్తుగా ఫిట్స్‌కు గురై అస్వస్థతకు లోనయ్యారు. ఈ ఘటనను గమనించిన డ్యూటీలో ఉన్న ఎస్ఐ రాజు మరియు జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ వెంటనే అప్రమత్తమయ్యారు. ఆలస్యం చేయకుండా పోలీస్ వాహనంలో బాధితుడిని వర్ధన్నపేటలోని సమీప ఆసుపత్రికి తరలించి, వైద్యులతో మాట్లాడి తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం జరిగిన విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. సకాలంలో స్పందించడంతో మధుసూదన్ ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మరియు డాక్టర్ బరిగెల శివ చూపిన మానవీయత, సేవాభావానికి స్థానికులు మరియు అధికారులు అభినందనలు తెలిపారు. ఎన్నికల విధుల్లో బాధ్యతతో పాటు మానవత్వం ఉంటే ప్రాణాలను కూడా కాపాడగలమని ఈ ఘటన స్పష్టం చేసింది.

## చెస్ నెట్వర్క్, ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణి





**పర్వతగిరి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలకేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఎంఈఓ బిక్షపతి అధ్యక్షత చెస్ నెట్వర్క్ గ్లోబల్,ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫౌండర్ మరియు ఆర్గనైజర్ కొదాటి సుధీర్ కెనడ మరియు ప్రతిమ ఫౌండేషన్ డాక్టర్ హరిణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెస్ బోర్డ్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బోయినపల్లి హరిణి మాట్లాడుతా చదరంగం ఆరోగ్యకరమైన ఆట అని, సరైన నిర్ణయాలు తీసుకోవడం లాంటి మెలకువలను ఈ ఆట నేర్పుతుందని, క్రమశిక్షణను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్నారైలు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కొడాటి సుధీర్ మాట్లాడుతా ఈరోజుల్లో చాలామంది పిల్లలు హానికరమైన సెల్,డిజిటల్ ఆకర్షణలకు బానిసలు అవుతున్న క్రమంలో చెస్ ఆట పట్ల ఆసక్తిని పెంపొందింప చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల లో ఆలోచన, మెలకువలు పెంచాలని పేర్కొన్నానరు, చెస్ ఆట ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె నవీన్ కుమార్, ఏనుగల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గాయపులింగారెడ్డి, వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,వెనిశెట్టి రాజన్న, డాక్టర్ ఏ విజయ్ కుమార్ రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, గంప అశోక్ కుమార్ రీటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్





**భూపాలపల్లిటౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 11 :** బుధవారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డులల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర ముఖ్య నేతలతో కలిసి పరిశీలిస్తూ, ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, మరియు ఎన్నికల నిర్వహణ తీరుపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి పట్టణ ప్రజలు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేశారన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 11 :** భూపాలపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న 2026 సాధారణ ఎన్నికల సందర్భంగా ఈరోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ మరియు వారి సతీమణి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున పోటీలో నిలిచిన ఐదు గురు అభ్యర్థులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. డబ్బులు, మద్యం విచ్చలవిడిగా ప్రవహిస్తున్న ఈ ఎన్నికల వాతావరణంలోనూ, ఎలాంటి లాభాపేక్ష లేకుండా, మొక్కవోని ధైర్యంతో నిస్వార్థంగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసిన అభ్యర్థులు ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు ఎలా స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకోవాలో ప్రజలకు తెలియజేస్తూ, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ చివరి నిమిషం వరకు పోరాటం చేసిన అభ్యర్థులు తెలంగాణ రాజ్యాధికార పార్టీకి గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆశీస్సులతో భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యర్థులతో పోటీపడి ప్రచారం కొనసాగించిన అభ్యర్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రస్తుత ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల ద్వారా జరుగుతున్న డబ్బు, మద్యం, అధికార దుర్వినియో గాన్ని ప్రజలు గమనించాలన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ ప్రజాస్వామిక పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవా లని, భవిష్యత్ రాజకీయాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీనే సరైన ప్రత్యామ్నాయమని రవి పటేల్ స్పష్టం చేశారు.

## ఓటర్లను ఆకర్షించిన హరిత పోలింగ్ కేంద్రం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలో జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ప్రత్యేకంగా హరిత పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని పచ్చదనం థీమ్‌తో అందంగా అలంకరించారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను మొక్కలు, ఆకుపచ్చ అలంకరణలతో తీర్చిదిద్దడంతో ఓటర్లను ఆకర్షిస్తోంది. ఓటు వేయడానికి వచ్చిన ప్రజలు హరిత సందేశంతో చేసిన ప్రత్యేక ఏర్పాట్లను ఆసక్తిగా వీక్షిస్తూ ప్రశంసిస్తున్నారు. పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రకృతి సంరక్షణ అవసరాన్ని తెలియజేయడమే ఈ హరిత పోలింగ్ కేంద్రం ఏర్పాటు యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## నల్లబెల్లిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :** నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్యాంక్ మేనేజర్ సౌజన్య కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవైసీ పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. బ్యాంక్ మేనేజర్ సౌజన్య ప్రజలకు సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, డిజిటల్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ బీమా పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్ రాజేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో కేవైసీ చేయించుకుంటేనే ఖాతా అప్డేట్ అవుతుంది

**- ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత**



**రాయపర్తి ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** బ్యాంకుల్లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ కేవైసీ చేయించుకుంటేనే ఖాతా అప్డేట్ అయి ప్రభుత్వము నుండి వచ్చే సబ్సిడీలు, వివిధ సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా ఖాతాలో జమ ఐతాయని ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత అన్నారు.బుధవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో వర్ధన్నపేట సి.ఎఫ్.ఎల్. సెంటర్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ (ఎఫ్ఎల్‌డబ్లు)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కేవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసీ పూర్తయితే ఖాతా యాక్టివ్‌గా ఉండి ప్రభుత్వ సబ్సిడీలు, వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి నేరుగా ఖాతాలో జమవుతుందని తెలిపారు.అనంతరం వర్ధన్నపేట సిఎఫ్ఎల్ కౌన్సిలర్ ఐత కమలాకర్ మాట్లాడుతూ కేవైసీ అప్డేట్ తో పాటు అనవసరమైన లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త గా ఉండాలని, ఎవరు కూడా మనీ మ్యూల్ బారిన ఉండాలని కూడా సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ తోట సోమ నరసయ్య, గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు యొక్క ఔన్నత్యాన్ని చాటేలా మోడల్ పోలింగ్ సెంటర్

### – జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ – మోడల్ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి ):




ఓటు యొక్క ఔన్నత్యాన్ని చాటేలా మోడల్ పోలింగ్ కేంద్రం ఉందన్నారు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్. బుధవారం రెండవ సాదారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని నారాయణ టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్ మరచిపోయి వచ్చిన ఓటర్లకు హెల్ప్ డెస్క్ సిబ్బంది ఏ విధంగా సహాయ పడతారనే అంశంపై అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరం లో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వయో వృద్ధులు, వికలాంగులకు సిబ్బంది ఏ విధమైన సహాయ సహకారాలు అందజేస్తున్నారనే అంశంపై ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు తదితర కనీస



అవసరాల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓటరు సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పోలింగ్ సరళిని పరిశీ




లించారు. ఆయన వెంట సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ తహసీల్దార్ పి.శ్రీనివాస్, డి ఈ వెంకన్న, అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## ఓటు వినియోగించుకున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):
రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం జరిగిన




పోలింగ్ ప్రక్రియలో పట్టణంలోని 41వ వార్డ్ లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని అన్నారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయం మీదే

నాంపల్లి,ఫిబ్రవరి,11(ప్రజా జ్యోతి):
కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయం మీదేనని మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్




మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలర్ బూరుగు రమేష్, మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పది, ఇంటర్మీడియట్ తరవాత పై చదువులు ఎంచుకోవలసిన కోర్సుల ప్రాముఖ్యతను గురించి తెలిపారు. అదేవిధంగా ఎంఈఓ మల్లికార్జున రావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మీ భవిష్యత్ ఉన్నతంగా ఉండాలంటే కష్టంతో కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి ఏ సబ్జెక్టు అయినా ఇష్టంతో చదవి ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సభకు విజయవంతం చేయండి: బుర్రి శ్రీరాములు

మునగాల, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):
నర్సింహుల గూడెం గ్రామంలో 11వ తేదీన గ్రామ శాఖ సమావేశం సోమపంగు గురవయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశా



నికి ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి కమ్రేడ్ బుర్రి శ్రీరాములు హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, 14వ తేదీన జగన్నాధపురంలో అమరవీరుల బహిరంగ సభ నిర్వహించబడనున్నట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర సీపీఎం పార్టీ కార్యదర్శి కమ్రేడ్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. బహిరంగ సభ అనంతరం మండలంలో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందన సభ కూడా నిర్వహించబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి నర్సింహుల గూడెం గ్రామం నుండి యువకులు, మహిళలు, పార్టీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున జగన్నాధపురంలో జరిగే సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు జే. విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు కొండారెడ్డి, నరసయ్య, శాఖ కార్యదర్శులు సీతారాములు, వెంకటరెడ్డి, కోడి గురవయ్య, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

### సర్పంచ్ మల్లికార్జున్

నూతనకల్.ఫిబ్రవరి11 (ప్రజా జ్యోతి):
గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. బుధవారం రాత్రి



గ్రామంలో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తమ ఇంటి పరిసరాలలో నీరును నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు ఉప్పుల వీరుయాదవ్ దానబోయిన మంగమ్మ గోవర్ధన్ శ్రీకాంత్ దేవేందర్ మధు కారోబార్ నకిరేకంటి శంభయ్య గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు విద్యకు దూరమయ్యేలా అక్రమ డిప్యూటేషన్లు

### పెద్దాపురం సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ వెల్లడి

నాంపల్లి, ఫిబ్రవరి,11(ప్రజా జ్యోతి):
మండలంలోని నుండి పెద్దాపురం ప్రాథమిక పాఠశాలలో దాదాపు 35 మంది పేద దళిత విద్యార్థులు చదువుతున్నారు. అక్కడ ప్రభుత్వము నలుగురు ఉపాధ్యాయులను నియమించడం జరిగింది.జులై నెలలో జరిగిన డిప్యూటేషన్ లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి, మండలంలో ప్రాథమిక పాఠశాల నర్సింహులగూడెంలో పనిచేస్తున్న ఒక ప్రధానోపాధ్యాయురాలను ప్రభుత్వం జారీ చేసిన జీ.వో. నెంబర్ 25 ప్రకారం అదే మండలంలో సర్దుబాటు చేయాలి. కానీ జీ.వోకు విరుద్ధంగా అక్రమంగా నరసింహులగూడెం పాఠశాలలో ఆమె అవసరం ఉన్నప్పటికీ వారిని మునుగోడు మండలంలోని పులిపల్పులకు డిప్టేషన్ వేశారు. ఇదేమిటని నరసింహుల గూడెం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ప్రజావాణిలో గత కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన సందర్భంలో ఇలాంటి అక్రమ డిప్రెషన్లు వేయవద్దని జిల్లా విద్యాశాఖ అధికారి పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధుల అండదండతో ఆ టీచర్ను ఇప్పటివరకు అక్కడనే కొనసాగిస్తున్నారు. ఆ ఉపాధ్యాయురాలు స్థానంలో పెద్దాపురం నుండి ఒక ఉపాధ్యాయురాలును డిప్టేషన్ వేశారు. అది అలా ఉండగా నాలుగు రోజుల క్రితం పెద్దాపురంలో ఉన్న మరొక ఉపాధ్యాయురాలుని అక్రమ డిప్టేషన్ మీద నకిరేకల్ మండలంలోని చందుపట్లకు జిల్లా విద్యాశాఖ అధికారి వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా మరొకసారి డిప్టేషన్ వేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో ఎక్కడ ఎక్కువ



ఉపాధ్యాయులు లేరని కేవలం పెద్దాపురంలో మాత్రమే ఉన్నారని పెద్దాపురంలో పాఠశాల నిర్వీర్యం చేయడం కోసం వారు కంకణ బద్దులై ఉన్నట్లు తెలుస్తుంది. అందుకే అక్కడనుండి టీచర్లను డిప్యూటేషన్ వేస్తున్నాడు. ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తి ఎక్కువగా ఉన్న సందర్భంలో అదే మండలంలో సర్దుబాటు చేయాలని నిబంధనలో ఉన్న వాటిని తుంగలో తొక్కి జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి పనిచేస్తున్నారని గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ మండిపడ్డారు. గ్రామంలో పేద విద్యార్థులు చాలా మంది వీరి యొక్క అక్రమ డిప్యూటేషన్ వల్ల విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారనీ ఇప్పటికైనా నర్సింలగూడెం నుండి పోయిన ఉపాధ్యాయురాలును వెనుకకు తీసుకొచ్చి మా పాఠశాలలో నుండి నకిరేకల్ నియోజకవర్గానికి వెళ్లే మరొక ఉపాధ్యాయురాలు యొక్క అక్రమ సర్దుబాటును నిలిపివేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున డిఇఓ కార్యాలయం ముందు ధర్నాలు నిరసనలు చేసి మా పాఠశాలను కాపాడుకుంటామని ఇప్పటికైనా మండలాలను దాటించి వేసే సర్దుబాట్లు మానుకోవాలని నల్లగొండ జిల్లాలో అనేక పాఠశాలలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికిని కేవలం పెద్దాపురం గ్రామాన్ని టార్గెట్గా చేస్తూ మా పేద విద్యార్థులకు అందవలసిన విద్యను అందకుండా పాఠశాల నిర్వీర్యం కోసం పని చేస్తున్నారని మండల విద్యాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి మీద రైట్ టు ఎడ్యుకేషన్ కేసు కూడా వేస్తామని వారు హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పర్సన్ వెలిజాల కవిత, పాఠశాల మాజీ ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ సైదులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### 15వ వార్డులో ఓటు వేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న రెండో విడత సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం



స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) 15వ వార్డులోని పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు సామాన్యుడి వజ్రాయుధమని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## సజావుగా సాగిన నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలు

నేరేడుచర్ల,ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగింది.ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు



హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు సమర్థవంతమైన ఏర్పాట్లు చేశారు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన భద్రతా ఏర్పాట్లు,అవసరమైన సదుపాయాలు కల్పించడంతో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేశారు.వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.పోలింగ్ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి శాంతిభద్రతలు కాపాడారు.13746 ఓటర్లకు గాను 10893 ఓట్లు పోలై 79.24 శాతం పోలింగ్ నమోదైంది.స్థానిక ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన ఈ ఎన్నికలు ప్రజల రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబించాయి.మొత్తంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిశాయి.

## ప్రశాంతంగా ముగిసిన మోత్కూర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ ఎన్నికలు

### ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పోలింగ్

మోత్కూర్ ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్



మున్సిపాలిటీలో నిర్వహించిన కౌన్సిలర్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రమశిక్షణతో వరుసలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా అధికారులు కచ్చితమైన చర్యలు తీసుకుని ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించారు. యువత, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొనడం విశేషం. కొన్ని కేంద్రాల్లో ఉదయం నుంచే ఓటర్ల రద్దీ కనిపించింది. ప్రత్యేకంగా వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారికి సహకరించారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఓట్ల లెక్కింపు నిర్ణీత తేదీన చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు, పార్టీల నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

హాలియా,ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి):
హాలియాలో మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి.ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ స్టేషన్ల దగ్గర క్యూ కట్టారు.ఓటర్లు కోసం 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.ఈనెల 13 న 8








గంటలకు మిర్యాలగూడ లోని అవంతిపురంలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.16 న మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది.ఎన్నికల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఓటింగ్ సరళిని పరిశీలించి ఓటర్లతో మాట్లాడారు.హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను ఇప్పటికే 10వ వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు ఎన్నికలు జరిగాయి.హాలియా మున్సిపాలిటీలో 11 వార్డులకు గాను 111696 ఓటర్లు ఉండగా 10033 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఒకటవ వార్డు మొత్తం ఓట్లు 990 ఓట్ల గాను 874 ఓట్లు పొలయ్యాయి.(88.28 శాతం) రెండో వార్డు 1110 ఓట్లకు గాను 951 (85.67),మూడో వార్డు 1052 ఓట్లకు గాను 847 ఓట్లు(80.51), నాలుగవ వార్డు 1041 ఓట్లకు గాను 902(86.64), ఐదవ వార్డు 1014 ఓట్లకు గాను 853 ఓట్లు (84.12),ఆరవ వార్డు 1078 ఓట్లకు గాను 916( 84.97), ఏడవ వార్డు 1089 ఓట్లకు గాను 930 ఓట్లు(85.39) ఎనిమిదవ వార్డు 1003ఓట్లకు గాను 810 ఓట్లు(80.75) 9వ వార్డు 1100 ఓట్లకు గాను 963 ఓట్లు(87.54) 11వ వార్డు 1077 ఓట్లకు గాను 982 ఓట్లు (91.17)ఓట్లు,12వ వార్డు 1142 ఓట్లకు గాను 1005 ఓట్లు (88.00) శాతం పోలైనట్లు తెలిపారు.

## ప్రశాంతంగా నందికొండ మున్సిపల్ పోలింగ్

నాగార్జునసాగర్
ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:
నందికొండ మున్సిపాలిటీలో బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా



ముగిసింది, 12 వార్డుల పరిధిలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 59.70 శాతం పోలింగ్ నమోదైనట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,వారి వెంట నల్గొండ జిల్లా ఎంపీ రఘువీర్ రెడ్డి,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఓటు వేశారు, ఎన్నికల నేపథ్యంలో నల్గొండ డిసిఆర్బి డీఎస్పీ రవి పర్యవేక్షణలో పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపట్టారు,ఉదయం 7 గంటలకే ఓటింగ్ ప్రారంభం కాగా,24 పోలింగ్ స్టేషన్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు,మొత్తం 12 వార్డులకు గాను 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు





చేశారు,మున్సిపాలిటీ పట్టణ పరిధిలో మొత్తం ఓటర్లు13,521 ఉండగా అందులో 7,079 మహిళ ఓటర్లు ఉన్నారు, అందులో పురుషులు 6,441,ఇతరులు 01 ఉన్నారు,పోలైన ఓట్లు 8,069 (59.70%) శాతం పోలైనట్లు వెల్లడించారు,ఓటింగ్ ప్రక్రియను విజయవంతం చేసిన సిబ్బందిని, శాంతిభద్రతలను కాపాడిన పోలీసులను మున్సిపల్ యంత్రాంగం అభినందించింది

# ఆర్మూర్‌లో పోలింగ్‌పై సీపీ పర్యవేక్షణ







**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి)** ఆర్మూర్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., బుధవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మధ్యాహ్న సమయంలో ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయం, సంతోష్ నగర్‌లోని విద్య హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఎక్కడా అలసత్వం ప్రదర్శించరాదని, ఓటర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా పరిస్థితులను సమీక్షించి, సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్హెచ్ఓ శ్రీ సత్యనారాయణ, ఏఆర్ఓ శ్రీ భూమేశ్వర్ తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ధర్పల్లిలో ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా శ్రీ మల్లన్న విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణం మరియు జాతర మహోత్సవాలు జరిగాయి.సందర్భంగా కురుమ యాదవ సంఘం అధ్యక్షులు జీర్ర రాజు మాట్లాడుతూ... శ్రీ మల్లన్న జాతర మహోత్సవాలు గత వారం రోజులుగా జరుగుతున్నాయని మొదటి మూడు రోజులు పురోహితులచే తర్వాత మూడు రోజులు ఒగ్గు కథ బృందం తో మల్లన్న కల్యాణం, గుండాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువం యాదవ సంఘం సభ్యులు, మహిళలు, పిల్లలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీకే తండా మాజీ
# సర్పంచ్ మోహన్ నాయక్ అరెస్ట్




**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 11** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మాజీ సర్పంచ్ మోహన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులను ఈరోజు ఇందల్వాయి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ సేవలల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చిన ధర్నాలను అడ్డుకోవడం జిల్లా అధ్యక్షులను అరెస్టు చేయడం సిగ్గుచేటని అక్షేపించారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని కేవలం అధికారకంగా ప్రకటించడం సరిపోదని ఆరోజు సెలవు దినంగా ప్రకటించడం ద్వారా గిరిజన సమాజానికి గౌరవం ఇవ్వాలని మోహన్ నాయక్ పేర్కొన్నారు. ఈ డిమాండ్ సాధన కోసం ఈరోజు జిల్లాలో ఎక్కడికక్కడ శాంతి ధర్నాలు నిర్వహించాలని సంఘం తరపున పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే ధర్నాలు నిర్వహించకుండా ముందస్తు చర్యలు పేరుతో నాయకులను జిల్లా అధ్యక్షులను అరెస్టు చేయడం. ప్రజాస్వామ్య హక్కులను సవరించడమేనని ఆయన విమర్శించారు ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని హక్కు అని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సేవలాల్ జయంతిని అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని మోహన్ నాయక్ డిమాండ్ చేశారు.

# శివరాత్రి వేడుకలకు సిద్ధం

– పుల్లూరు శివాలయంలో పరిశుభ్రత కార్యక్రమం



**రాజంపేట ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని రాజంపేట మండల కేంద్రంలోని పుల్లూరు శివాలయం ఆలయ ప్రాంగణంలో బుధవారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆలయ పరిసరాలను పూర్తిగా శుభ్రపరిచి, భక్తులకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టారు. రాబోయే శివరాత్రి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని భావించి, ముందస్తుగా ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, తెలిపారు. గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని సహకరించాలని ఆయన కోరారు.

# సీఎం కప్ ఫైనల్ విన్నర్ మాన్యశ్రీ




**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11. (ప్రజాజ్యోతి)** సీఎం కప్ లో భాగంగా కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుమారి గందే మాన్యశ్రీ ప్రశాంత్ అద్భుత ప్రతిభని ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిందని, కామారెడ్డి జిల్లా సింగిల్స్ అండర్–19 బాలికల విభాగం, మిక్సడ్ డబుల్స్ విజేతగా రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి ఎన్నికైందని కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు జ్యోత్స్న ప్రశాంత్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




# కొండాపూర్‌లో దళితుడిపై దాడి

– ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలి



**నిజామాబాదు రూరల్: ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఎల్లమ్మ పండుగ సందర్భంగా దళితుడిపై దాడి జరిగిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రభాకర్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కులదూషణలతో దాడి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.బాధితుడు ప్రభాకర్ తన వృత్తి ప్రకారం పండుగలో భాగంగా డప్పు వాయిస్తుండగా, కన్నపురం సాయి కుమార్ గౌడ్, కన్నపురం ప్రశాంత్ గౌడ్‌లు వచ్చి కులం పేరుతో దూషించారని తెలిపారు. టీషర్టును చింపివేసి, డప్పును పగలగొట్టడంతో పాటు శారీరకంగా దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనపై గ్రామ సర్పంచ్, వీడీసీ సభ్యులు ఇరు వర్గాల పెద్దలను పిలిచి రాజీ ప్రయత్నం చేసినప్పటికీ, పరిష్కారం కాలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కులదూషణలు, దాడుల వంటి ఘటనలు సమాజంలో అసహనానికి దారితీస్తాయని, ఇలాంటి చర్యలను సహించబోమని వారు హెచ్చరించారు. బాధితుడికి చట్టపరమైన రక్షణ కల్పించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు నక్క రాజేందర్, ఉపాధ్యక్షుడు నల్ల బచ్చన్న, కార్యదర్శి గురిజాల నరేందర్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు మొట్టల దీపక్, నాయకులు ముక్కెర సుమన్, నల్ల సుభాష్, సుద్దాల ఆనంద్, ముక్కెర సుభాష్, దర్శనం సంతోష్, ముక్కెర సాయిలు, మారుపాక రాజేష్, మొట్టల రాము, దర్శనం అశోక్, నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ చౌరస్తాలో రాస్తారోకో

– ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు దిష్టిబొమ్మతో శివయాత్రా చెప్పుల దండలతో వినూత్న నిరసన దిష్టిబొమ్మ దగ్ధం

– పోలీసుల జులుం నశించాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆందోళన

– రుద్రూర్ చౌరస్తా ప్రాంగణం ఆందోళనతో దద్దరిల్లిపోయింది





**బోధన్ ఆర్సి ప్రజా జ్యోతి** బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ను బాన్సువాడ పట్టణంలో తాడుకోల్ చౌరస్తా ప్రాంగణంలో ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు తన అనుచరులతో తన చేతిలో పైసలు ఇచ్చి పైసలు పంచుతున్నాడు అనే, ఆయనపై తీవ్రంగా దాడి చేసి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయడంలో అత్యుత్సాహం చేశారు అంటూ మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి చంద్రశేఖర్ అభిమానులు రుద్రూరు చౌరస్తా ప్రాంగణంలో పెద్ద ఎత్తున చేరుకొని టెంటు వేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారి వారి అభిప్రాయాలను మీడియాకు అదే విధంగా పబ్లిక్కు తెలియజేసేలా కాసుల బాలరాజు పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తమ తమ అభిప్రాయాన్ని తెలియచేశారు. అనంతరం రుద్రూర్ చౌరస్తా ప్రాంగణంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు కాసుల బాలరాజు దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి వినూత్న నిరసన చేశారు అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు బగ్గుమన్నారు పోలీసుల జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనతో రుద్రూరు చౌరస్తా ప్రాంగణం దద్దరిల్లిపోయింది

# తుక్కోజివాడిలో ఉచిత వైద్య శిబిరం




**సదాశివనగర్ ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** సదాశివనగరం మండలం తుక్కోజివాడి గ్రామంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. రక్తపోటు, షుగర్, జలుబు, దగ్గు తదితర సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.పరీక్షల అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి రావాలని సూచించారు. గ్రామస్థులు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామానికి వచ్చి ఉచిత వైద్య సేవలు అందించిన మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్లేసంగారావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా క్యూలైన్‌లో
# నిలబడి ఓటు వేసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో కామారెడ్డి పట్టణం రాజకీయ కోలాహలంతో నిండిపోయింది. బుధవారం జరుగుతున్న ఈ పోలింగ్ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తన ఓటు హక్కును వినియోగించుకొని పౌర బాధ్యతను చాటుకున్నారు. ఉదయాన్నే పట్టణంలోని వార్డు నెంబర్ 49, పోలింగ్ స్టేషన్ నెంబర్ 151 (గంజ్ స్కూల్) కు చేరుకున్న షబ్బీర్ అలీ, ఎటువంటి హంగూ ఆర్భాటం లేకుండా ఒక సాధారణ పౌరునిలా క్యూలైన్‌లో నిలబడ్డారు. తన వంతు వచ్చే వరకు వేచి చూసి ఓటు వేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## కిరాయి చెల్లించని
# అక్రమ షాపులపై పంచాయతీ కఠిన చర్యలు



**రాజంపేట ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ మడిగిలను కిరాయి చెల్లించకుండా అక్రమంగా వినియోగిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్న షాపులపై గ్రామపంచాయతీ అధికారులు బుధవారం కఠిన చర్యలు చేపట్టారు. పంచాయతీ సిబ్బంది సంబంధిత దుకాణాలకు తాళాలు వేసి స్వాధీనపరుచుకున్నారు. ప్రభుత్వ స్థలంలో మడిగిలను తీసుకుని ప్రతినెల గ్రామపంచాయతీకి కిరాయి చెల్లించకుండా వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామపంచాయతీ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించేవారిపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను అనుమతి లేకుండా వినియోగించుకోవడం చట్టవిరుద్ధమని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సిబ్బంది రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును
## వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 18 లిమ్రా గార్డెన్ సమీపం లో గల ప్రైమరీ స్కూల్, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం పిఎస్. నంబర్.55 పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు.

## ధర్పల్లి ఆదర్శ
## పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం



**ధర్పల్లి ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి.** ధర్పల్లి మండల కేంద్రంలోని గవర్నమెంట్ మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో 100 సీట్లు 7, 8, 9, 10 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు దరఖాస్తుకు అవకాశం ఈనెల 28వ తేదీ వరకు కలదు. కావున ధర్పల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాము. దరఖాస్తు ఈనెల 28వ తేదీలోపు మీసేవ కేంద్రాలలో చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపల్ పి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆన్లైన్ మోసాల మీద అవగాహన



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి.** అర్ బి ఐ మార్గ దర్శకాల మేరకు కమ్మర్ పల్లి ఎన్ డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో కేవైసి అప్పుడేట్, ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్యాంకు యొక్క సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ మరియు పంచాయతీ కార్యదర్శి గంగా జమున వార్డు సభ్యులు వేములవాడ జగదీశ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ భార్గవ, బ్యాంకు సిబ్బంది అనుకో అంకితు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ ఎన్నికల్లో
# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్
రాహుల్ రాజ్ దంపతులు









**మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గాంధీనగర్ వార్డ్ నెంబర్ -18 పోలింగ్ స్టేషన్ నెంబర్ 35 వద్ద కలెక్టర్ దంపతులు సామాన్య ఓటరుల్లా వరుసలో నిలబడి ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్
- మెదక్ మున్సిపాలిటీలో 100 శాతం ఓటింగ్ జరగాలి
- సాధారణ పరిశీలకులు రవి కిరణ్






**మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు సాధారణ పరిశీలకులు రవి కిరణ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలో ఉన్న పలు వార్డులలో, పోలింగ్ కేంద్రలలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందిని, పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను ఓటింగ్ ఏర్పాట్లు ఎలా ఉన్నాయంటూ తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు రవి కిరణ్ మాట్లాడుతూ.. మెదక్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నా యన్నారు. మెదక్ జిల్లా మున్సిపల్ ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని మెదక్ మున్సిపాలిటీలో 100 శాతం ఓటింగ్ జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి,డి ఎస్ పి ప్రసన్న కుమార్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు



**కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 11:** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్ల నిర్మాణాలు చేపడతామని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీ కరెంటు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన కరెంటు పోళ్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. ఈ గ్రామ సభకు గ్రామానికి సంబంధించిన అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిఏ, అంగన్వాడీ టీచర్, విద్యుత్ సిబ్బంది, నీటి సరఫరా సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు దొడ్ల చంద్రకళ రాజప్ప,సుధాకర్, అంజయ్య మమతా శ్రీనివాస్, గంగయ్య, నవీన్ కుమార్ సంగీత , గ్రామ పెద్దలు దత్తురావు,సిద్ధప్ప మల్లప్ప, మంగళ కృష్ణ మంగలి పండరి శివాజీ,దిగంబర్, సీకయ్య, ఎలుక చంద్రయ్య, రామకృష్ణయ్య విష్ణువర్ధన్ మంగళ్ నరసింహులు ఆయిల్ శేఖర్ అజయ్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడల్లో
# సిర్గాపూర్ ఎస్టీ హాస్టల్ అమ్మాయిల ఎంపిక

**సిర్గాపూర్ ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్టి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 5 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పిఈటీ సుమలత తెలిపారు. 200 మీటర్ రన్నింగ్ లో మొదటి స్థానం, లాంగ్ జంప్ లో అంజలి రెండో స్థానం, 100 మీటర్ల పరుగులో బిందు రెండవ స్థానం సాధించారని చెప్పారు. అదేవిధంగా కబడ్డీలో మీరా, నందిని సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపిక కాగా సుమలత షార్ట్ పుట్, జావలిన్ త్రోలో మొదటి స్థానాన్ని సాధించారన్నారు.



## కడ్పల్‌లో ఘనంగా
# నిండు కలశాల స్వామి పల్లకితో ఊరేగింపు



**సిర్గాపూర్ ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో బుధవారం నాడు గోపాల కాలా మహోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో గ్రామానికి చెందిన మహిళలు నిండు కలశాలు, మంగళ హారతులతో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక దాసాంజనేయ స్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవాల వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అఖండ హరినామ సప్తహం కార్యక్రమంలోని గోపాల కాలా భార్గవి సాంప్రదాయ భజనలతో స్వామివారి పల్లకి సేవ, శోభాయాత్ర ఊరేగింపు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భజన భక్తులు, మహిళలు, యువకులు గ్రామస్థులు, గ్రామ ఆడ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్నికల 'బిజీ'.. అక్రమార్కులకు 'ఈజీ'.!





- అధికారులు ఓట్ల విధుల్లో అక్రమార్కులు ఫిల్టర్ల పనుల్లో
- తనిఖీలు లేకపోవడంతో అక్రమార్కుల ఇష్టారాజ్యం..!

**నర్సాపూర్ ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)** ఒకవైపు ప్రజాస్వామ్య పండుగ.. మరోవైపు ప్రకృతి సంపద దోపిడీ! నర్సాపూర్ పట్టణంలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొంది. యంత్రాంగమంతా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, ఇతర ఎన్నికల విధుల్లో తలమునకలై ఉ ఒడటాన్ని అక్రమార్కులు తమకు వరంగా మార్చుకున్నారు. అధికారులు అటువైపు బిజీగా ఉంటే, తాము ఇటువైపు ఇసుకను తోడేయడం ఈజీ అని భావించి అక్రమ ఇసుక ఫిల్టర్లకు తెరలేపారు. నర్సాపూర్ మండల పరిధిలోని మహమ్మదాబాద్, చిప్పల్‌తుర్తి గ్రామ శివారు ప్రాంతాలు ఇప్పుడు అక్రమ వ్యాపారానికి ప్రధాన కేంద్రాలుగా మారాయి. సరిహద్దు ప్రాంతాల్లో ఎవరూ పట్టించుకోరనే ధీమాతో ఇసుక ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. దొంగచాటుగా గ్రామ శివారు ప్రాంతాల్లోని కాలేశ్వరం, వాగులు, వంకల నుంచి ఇసుకను తరలిస్తూ ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేసి సొమ్ము చేసుకుంటున్నారు.

**నిఘా నీడ లేదు.. అడిగే వారే లేరు!**

ప్రస్తుతం రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం పూర్తిగా ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంది. దీన్ని అదునుగా తీసుకున్న ఇసుక మాఫియా, రాత్రింబవళ్లు తేడా లేకుండా యంత్రాలను రంగంలోకి దించింది. ఫిల్టర్ల కోసం భారీగా నీటిని వినియోగిస్తూ భూగర్భ జలాలను తోడేస్తున్నారు. ఎన్నికల హడావుడి ముగిసేలోపే గరిష్టంగా ఇసుకను నిల్వ చేసేందుకు ప్రైవేట్ స్థలాలను వినియోగిస్తున్నారు. యంత్రాంగం వెంటనే స్పందించి, సరిహద్దు ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించి ఈ అక్రమ ఇసుక ఫిల్టర్లకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



**కొమురవెల్లి ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):-** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొమరవెల్లి మండలంలోని అయినాపూర్ పోసాని పెల్లి రామ్ సాగర్ కొమురవెల్లి గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లుచీ.జు.గా. 2020 చట్టాన్ని రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఐసిడిఎస్ ను రక్షించాలని అంగన్వాడి టీచర్స్ హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్లకు రూ.1800/- ల ఫిక్స్ వేతనం ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచాలి ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 ల పారితోషకాలను వెంటనే అమలు చేయాలని 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని పల్స్ పోలియో పెండింగ్ బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ ఉద్యోగులను బద్ధీకరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. విద్యుత్ సవరణ, వి బి జి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో విదేశీ పెట్టుబడి అనుమతించడం లాంటి కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక ప్రమాదకర విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ,రాష్ట్ర కార్మిక సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్ల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సాయిలు కిషన్ రొద్ద నరసింహులు అరుణ మంజుల పుష్ప కలబాలవ్వ తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియాతో అధిక లాభాలు
- రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి - ఎల్లమజాలులో నానో రైతు సదస్సు






**చిన్నకోదూరు, ఫిబ్రవరి11,(ప్రజా జ్యోతి):-** రైతన్నలు పంట సాగులో నానో యూరియాను వాడితే అధిక లాభాలు పొందవచ్చని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలను పండించాలని ఇఫ్ కో డైరెక్టర్ మార గంగారెడ్డి కోరారు. నానో దత్తత గ్రామమైన ఎల్లమ్మ జాలులో ఇఫ్ కో నానోరైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యమానికి ఇఫ్ కో మార్కెటింగ్ డైరెక్టర్ యోగేంద్ర కుమార్,సీనియర్ జనరల్ మేనేజర్ సంజయ్ కుల్ శేస్త్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతికతలను అవలంబిస్తూ దిగుబడులు పెంచుకోవాలని, భూమి సారాన్ని కాపాడుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. నానో యూరియా వినియోగంతో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చని తెలిపారు. నానో యూరియా వినియోగం ద్వారా తక్కువ పరిమాణంలోనే అధిక ఫలితాలు సాధ్యమవుతాయని, పంటల పెరుగుదలకు అవసరమైన పోషకాలను సమర్థవంతంగా అందించవచ్చని వివరించారు. అదేవిధంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందన్నారు. రైతులు నానో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, శాస్త్రీయ విధానాలతో సాగు చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. అంతకు ముందు మిర్చి రైతు పరకపెల్లి కనకయ్య వ్యవసాయ పొలంలో నానో యూరియాతో సాగు చేస్తున్న మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ నానో యూరియా వాడిన మిరప పంట దిగుబడి అధికంగా వస్తుందని, పంట బాగుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి,పద్మ, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి, ఇఫ్ కో జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు, మండల వ్యవసాయాధికారి జయంత్ కుమార్,ఎఫ్పీఓ చైర్మన్ ఏలేటి వెంకట్ రెడ్డి, ఏమిరెడ్డి భూం రెడ్డి, అశోక్ రెడ్డి,ఆయా గ్రామాల ఏఈఓలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**సిద్దిపేట , ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ తెలిపారు. సిద్దిపేట పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన తొమ్మిది మందికి కోర్టు 92 వేల రూపాయల జరిమానా విధించగా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన మరో వ్యక్తికి ఐదు వేల జరిమానా విధించారు. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ నేతృత్వంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించి పట్టుకున్నారు. వారిని స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా శిక్షలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని సీఐ ప్రవీణ్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు
- మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామ చౌరస్తాలో మంగళవారం లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, లింగుపల్లి గ్రామానికి చెందిన కిచ్చని గంగయ్య రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చిన +జీ 36 ఎ 4797 నంబర్ గల లారీ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గంగయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని సిద్ధిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు తప్పవు

**సిద్దిపేట, ఫిబ్రవరి 11,(ప్రజాజ్యోతి) :** ఫుట్‌పాత్ ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు చేపట్టి పలు దుకాణాలకు జరిమానాలు విధించారు. పట్టణంలోని రెండవ వార్డు నర్సాపురంలో ఉన్న నటరాజ మాడల్ రైస్, ఆయిల్ మిల్, పారబాయిల్డ్ మిల్ నుంచి 2,88,400 రూపాయల పన్ను వసూలు చేశారు. పట్టణ ప్రజలు పన్నులు, వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించాలని కోరారు. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినందుకు దీక్ష పరివర్ పాఠశాలకు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు.



# మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందచేత



**నంగునూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన వర్దోలు లచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు మృతురాల కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించగా బుధవారం నాడు స్థానిక సర్పంచ్ పోతరబోయిన ఓజల్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య నాయకులు వేణు చక్రవర్తి వెంకట్ రవి రాకేష్ ఆంజనేయులు మృతురాల కుటుంబానికి అందజేయడం జరిగింది.

# అనారోగ్యంతో యువకుడు మృతి
- ఆర్థిక సహాయం అందజేసిన యువకులు



**కొల్చారం (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 11:** అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బురిగల్ల రాములు (26) మృతి చెందాడు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని గ్రామానికి తరలించారు. యువకుడు రాములు అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి కావడంతో గ్రామంలో ఉన్న యువకులు అందరూ కలిసి 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమేశ్వర్, యూత్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, అనిల్, పవన్ ,ఆనంద్ ,రవి ముదిరాజ్ ,రాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు



**సిద్దిపేట, ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఈ నెల 13న జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్ తెలిపారు. లెక్కింపు కేంద్రాల పరిధిలో ఐదుగురికి మించి గుమికూడడం, ఊరేగింపులు, ఆయుధాలు తీసుకురావడం, మైకుల వినియోగం, బాణసంచా కాల్చడం నిషేధించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రచారానికి అనుమతి లేదన్నారు. ఈ ఆదేశాలు 13 వ తేదీ ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా సహకరించాలని కోరారు.

## ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**డాక్టర్ మెతుకు ఆనంద్**






**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం మన బాధ్యత అని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో డాక్టర్ మెతుకు ఆనంద్ కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆయనతో పాటు సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ , కూతురు వినూత్న ఆనంద్ కూడా తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భయంగా ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలు శాంతియుతంగా ఓటింగ్‌లో పాల్గొంటున్నారని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డ్ నెంబర్ 6, పోలింగ్ స్టేషన్ 15లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో తన ఓటు వినియోగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**కొడంగల్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గంలోని కొడంగల్ మున్సిపల్‌లో ఆరవ వార్డు 12వ బూత్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో విచ్చేసి ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎనుముల రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కొడంగల్ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుండి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు, ముఖ్యమంత్రి కోడంగల్ విచ్చేయుచున్న సందర్భంగా కోడంగల్ లో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీరుచుకోవడంతో మున్సిపల్ ఎన్నికలు సజావుగా కొనసాగాయి.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు

**- బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** నేతాజీ నగర్ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.గచ్చిబౌలి నేతాజీ నగర్ కాలనీలో విద్యుత్ లో వోల్టేజ్ కారణంగా కాలనీ ప్రజలు కరెంటు సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యలపై కాలనీ అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా నల్లగండ్ల ఏఈ గచ్చిబౌలి ఏడి, డిఈ కి సమాచారం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించి నేతాజీ నగర్ లో పాత ట్రాన్స్ఫారం తీసి కొత్త ట్రాన్స్ఫారం వేయడం జరిగింది. హండ్రెడ్ 100 కెవి ఏ నుండి 160 కె.వి కెపాసిటీగా పెంచడం జరిగింది. కరెంట్ లైన్మెన్ రమేష్ సిబ్బంది ద్వారా ట్రాన్స్ఫార్మర్ అమర్చడం జరిగింది. నేతాజీ నగర్ కాలనీలో లో వోల్టేజ్ సమస్యల్ని సత్వరమే పరిష్కరించినందుకు విద్యుత్ శాఖ ఏఈ డిఈ అధికారులకు ధన్యవాదాలుతెలియజేసినా కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.

# పాఠశాల నిర్మాణం ముసుగులో అక్రమ నిర్మాణం

- సర్వే నంబర్ 111లోని ప్రభుత్వ భూమిలో షాపింగ్ కంప్లెక్స్! - ఎన్నికల హడావిడిలో అధికారులు
- నిర్మాణం ముసుగులో పాఠశాల భూమి ఆక్రమణ! • కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న నిర్వాహకులు
- పాఠశాల స్థలాన్ని వదిలిపెట్టేదే లేదు విద్యాకమిటి చైర్మన్ లొంక పాండు





**తాండూరు ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి):** తాండూరు పట్టణంలోని విజయ విద్యాలయ (వివిఎన్ఎస్) ఉన్నత పాఠశాలకు చెందిన ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 111 లో మొత్తం విస్తీర్ణం 14 ఎకరాల 14 గుంటల భూమి ఉంది. అందులో 2 ఎకరాల విస్తీర్ణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం, దోబిగాట్, స్మశాన వాటికతో పాటు విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల నిర్మాణం ఉంది. అదే సర్వే నెంబర్ లోని మరికొంత భూమి పాఠశాల ప్రాంగణంతో పాటు ప్రధాన రోడ్డుపై కాళీ స్థలం ఉంది. దీంతో ఆక్రమణదారుల కన్ను పబడడంతో పాఠశాల ముసుగులో దర్జాగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తూ అట్టి స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వివాదాస్పందంగా ఉన్న సర్వేనెంబర్ 111భూమిని రక్షించడం కోసం కొంతమంది పూర్వ విద్యార్థులు, విద్యాకమిటి చైర్మన్ పలువురి సహాయంతో కోర్టును ఆశ్రయించారు. దీంతో మధ్యతర ఉత్తర్వులు జారీ చేసిన కోర్టు సర్వేనెంబర్ 111 లో ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టవద్దని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇవేమాత్రం పట్టించు కోకుండా కోర్టు ఆదేశాలను కూడ బేఖాదర్ చేస్తూ దర్జాగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఎలాగైనా రక్షించాలని పాఠశాల పూర్వ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి భూమి ఆక్రమణలో పలువురి పెద్దలు, మధ్యవర్తిత్వం వహిస్తున్న కొందరు రాజకీయ నాయకులు, ఇతరులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆధిపత్య పోరులో మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులు కూడ బలి అవుతున్నారు. ఇంత జరుగుతున్నా కూడా ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాండూరు తహశీల్దార్ తారసింగ్, మున్సిపల్ మాజీ కమిషనర్ యాదగిరి అప్పట్లో ఆయా శాఖల సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను నిలిపివేశారు. మరి కొంతమంది చేతివాటంతో పరోక్షంగా మద్దతు పలుకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కోరుతున్నారు.

# యెన్కెపల్లిలో ఓటు హక్కు వినియోగించిన చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి





**మొయినాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల్లో చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన పోలింగ్ కేంద్రానికి చేరుకుని, అధికారులకు అవసరమైన వివరాలు సమర్పించి, క్రమంగా వరుసలో నిలబడి ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న గొప్ప అధికారం అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రాంతీయ ప్రగతి, మంచి పాలన కోసం ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా, బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం పొందుతారని అన్నారు. యెన్కెపల్లి గ్రామంలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఎన్నికల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించారు. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొనడం గమనార్హం. ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములవుతూ పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు.. పదవుల కోసం ప్రజలను మోసం చేశారు

- చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి నవతారెడ్డి
- పదవుల కోసం విలువలు తాకట్టు.. స్వలాభం కోసం డివిజన్ల తాకట్టు..
- గడువు ముగిసినా పాపం పోదు.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే!లి
- నాడు అధికారంలో ఉన్న కారులో షికారు..నేడు అధికారం లో ఉన్న చేతిలో చేయి
- రాజ్యాంగం నుండి తప్పించుకున్నా ప్రజా కోర్టులో శిక్ష తప్పదు




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ,గెలిపించిన ప్రజలకు, పార్టీకి వెన్నుపోటు పొడిచిన కొంత మంది కార్పొరేటర్ల పాపాలకు నిష్కృతి లేదని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. నేటితో కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేత్కర్ విగ్రహం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజ్యాంగం రాసిన మీ సాక్షిగానే.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేసిన ఫిరాయింపుదారులను ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా శిక్షించాలి.

**నాడు కారులో షికారు.. నేడు చేతిలో చేయి! :** బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి, రెండేళ్లు పదవిని అనుభవించి, తీరా అధికారం మారగానే నైతిక విలువలను వదిలేసి కాంగ్రెస్ గూటికి చేరడాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. అంబేత్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను వీరు తుంగలో తొక్కారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారడం అంటే.. పరోక్షంగా రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్‌ను అవమానించడమే అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్వలాభం కోసమే ఈ జంపింగ్‌లు జరిగాయని, దీనిని ప్రజలెవరూ హర్షించడం లేదని పేర్కొన్నారు.

**ప్రజా కోర్టులో శిక్ష తప్పదు...** అంబేత్కర్ విగ్రహం సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వేడి పుట్టించాయి. నేటితో మీ పదవీ కాలం ముగిసింది, రేపటి నుంచి మీరు కూడా 'మాజీ' లే, ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తారు? అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై, రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించిన ఈ 'మాజీ'లకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**ఫిరాయింపు దారులను డివిజన్ల నుంచి తరిమికొట్టండి..:** అవకాశవాద రాజకీయాలకు పాల్పడిన వారిని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్ళిన వారిని మళ్లీ డివిజన్లలో అడుగుపెట్టనివ్వొద్దు. ఓటు అనే ఆయుధంతో వారికి బుద్ధి చెప్పండి అని బీఆర్ఎస్ నేతలు ప్రజలను కోరారు. ఇలాంటి వారికి టికెట్లు ఇస్తే చిత్తుగా ఓడించేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అంబేత్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

**ముగిసిన అధికారం.. మిగిలిన అపవాదు.. :** అధికారం శాశ్వతం కాదని, నమ్ముకున్న సిద్ధాంతం, నిలబడ్డ విలువలెప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని, కానీ ఈ ఫిరాయింపు ప్రజాప్రతినిధులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని స్థానిక నేతలు ఎద్దేవా చేశారు.




## పోలింగ్ కేంద్రాల పరిశీలనలో జనరల్ అబ్జర్వర్ రవి





**పరిగి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు జనరల్ అబ్జర్వర్ రవి, వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర, తహశీల్దార్ వెంకటేశ్వరి తోసహా పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డ గ్రామంలోని 15 అలాగే 16 పోలింగ్ స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి వారి సిద్ధతపై వివరాలు తెలుసుకున్నారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులు తెలిపారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలం

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వారి సతీమణి కొప్పుల ప్రతిమా రెడ్డి బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు అనేది ప్రతి ఒక్కరి జన్మహక్కు అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి స్వతంత్రంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## అడ్ల శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 11.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రధాన అనుచరుడు, ఆత్మీయుడు అడ్ల శ్రీనివాస్ ఇటీవల స్వర్గస్తులైనారు.బుధవారం దశదిన కర్మ కార్యక్రమం మల్కాజ్ గిరి లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ దశదిన కర్మ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పట్టణ వాసులు

**చంటి బిడ్డలతో పోలింగ్ కేంద్రానికి వచ్చిన మహిళలు**



**తాండూరు ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో పట్టణవాసులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ స్టేషన్ల వద్దకు తరలివచ్చిన ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరికొందరు మహిళలు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం చంటిపాపలతో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం మా చంటి బిడ్డలతో వచ్చామని చెప్పారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో సాయంత్రం వరకు కూడా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికల ముగిశాయి.

# కరీంనగర్ జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

**హుజూరాబాద్‌లో అత్యధికంగా 81.47% పోలింగ్ నమోదు**
**వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ**
**పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్**
**పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11: రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు–2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలలో బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా



సాగిందని అధికారులు తెలిపారు.

కార్పొరేషన్‌లో 62.98 శాతం పోలింగ్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 3,40,580 మంది ఓటర్లు ఉండగా, 2,14,486 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 62.98 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో 1,08,888 మంది మహిళలు, 1,05,579 మంది పురుష ఓటర్లు ఉన్నారు. మొత్తం 477 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ నిర్వహించారు.

మున్సిపాలిటీల వారీగా పోలింగ్ శాతం

జమ్మికుంట మున్సిపాలిటీ:
30 వార్డుల్లో 79.81% పోలింగ్ నమోదైంది. 34,455



మంది ఓటర్లలో 27,498 మంది ఓటు వేశారు.

హుజూరాబాద్ మున్సిపాలిటీ:
30 వార్డుల్లో 81.47% పోలింగ్ నమోదై జిల్లాలోనే అత్యధిక శాతం సాధించింది. 29,531 మంది ఓటర్లలో 24,060 మంది ఓటు హక్కు వినియోగించారు.

చొప్పదండి మున్సిపాలిటీ
14 వార్డుల్లో 78.76% పోలింగ్ నమోదైంది. 13,916 మంది ఓటర్లలో 10,960 మంది ఓటు వేశారు.

పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణను సమీక్షించారు. కరీంనగర్‌లోని రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ కార్యాలయం, జ్యోతినగర్ ఎస్సార్ ఉన్నత పాఠశాల కేంద్రాలను పరిశీలించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి ఓటర్లకు మొక్కలు పంపిణీ చేసిన చర్యను అభినందించారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా, అభ్యర్థుల జాబితా ప్రదర్శన, నమోదైన పోలింగ్ శాతం వంటి అంశాలను



పరిశీలించి ప్రిసైడింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. సాయంత్రం 5 గంటలలోపు క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు వేయడానికి అవకాశం కల్పించాలని ఆదేశించారు.

వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ

అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టరేట్‌లోని స్క్రీన్ల ద్వారా ఎన్నికల సరళిని నిరంతరం పర్యవేక్షించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో సమస్యాత్మక కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు.

పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బుధవారం జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సి పి గౌస్ ఆలం క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా తీరుగతులను స్వయంగా పర్యవేక్షించారు.

ముఖ్యంగా క్రిటికల్ (సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ, అక్కడ ఏర్పాటు చేసిన అదనపు బలగాల మోహరింపును తనిఖీ చేశారు.

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

ఈనెల 13న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్



కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కరీంనగర్ నగరంలోని 50వ డివిజన్ పరిధిలో ఉన్న జ్యోతినగర్ ఎస్సార్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 361వ పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ తన ఓటు హక్కును వినియోగిం





చుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఓటు వేశారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆయనను అధికారులు స్వాగతించి, అవసరమైన ఏర్పాట్లను వివరించారు.

ఓటు హక్కు వినియోగించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, నగర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పౌరులకు పిలుపునిచ్చారు.పోలింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండగా, ఓటర్లు శాంతియుత వాతావరణంలో తమ ఓటును వినియోగిస్తున్నారు.

## యూరియా కోసం రైతులు నిరసన

శంకరపట్నం : ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో యూరియా పంపిణీ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేస్తూ రైతులు బుధవారం రోజున ఆందోళన చేపట్టారు. మెటపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(PACS) గోదాం ఎదుట రైతన్నలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్



ద్వారా ఎరువుల పంపిణీ లో తీవ్ర జాప్యం జరుగుతుందని. తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

శంకరపట్నం : ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కన్నాపూర్, గద్దపాక, కేశవపట్నం ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అకస్మాకంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జనవరి 31 నుంచి ఇప్పటివరకు



రైతులు యాప్ లో 7,439 యూరియా బస్తాలను బుక్ చేసుకోగా,6,703 బస్తాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మెట్పల్లి తాడికల్ ఫ్యాక్స్ (PACS) గోదాముకు మరో 60 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు ఆమె వెల్లడించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల


కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి) మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ 52వ డివిజన్‌లోని ట్రినిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో వారు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి



పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ప్రజల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాల్లో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.

## ఓటు హక్కు వినియోగించు కున్న వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు క్రిస్టియన్ కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రానికి చేరుకున్న



ఆయనను ఎన్నికల సిబ్బంది స్వాగతించి, ఓటు ప్రక్రియను నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలపాటుకు ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.నగర అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రమే కారణం

- **బండి సంజయ్ రైతులకు యూరియా అందించాల్సిన బాధ్యత నీకు లేదా**
- **ప్రజాస్వామ్యం గురించి గంగుల కమలాకర్ మాట్లాడటం సిగ్గుచేటు**
- **సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని, యూరియా ఇవ్వకుండా మోసం చేస్తోందని బండి సంజయ్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన యూరియా వాటాను సకాలంలో అందించకుండా బిజెపి సర్కార్ మోసం చేసిందని మండిపడ్డారు.. కేంద్రం వాటా నిలిపేసి బదనాం మాత్రం రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు రైతులు ఓట్లు వేయలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. యూరియా పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాష్ట్రానికి వచ్చే వాటా విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుడా చైర్మన్ కోరారు..రైతాంగం దగ్గర రాష్ట్ర ప్రభుత్వాన్ని కావాలనే బదనాం చేసే ప్రయత్నం జరుగుతోం



దని మండిపడ్డారు. ఇదే సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, ఓటుకు పదివేల రూపాయలు ఇచ్చి కొంటున్నారని గంగుల కమలాకర్ చేసిన ఆరోపణ పైన కూడా సుడా చైర్మన్ స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని, విచ్చలవిడిగా టిఆర్ఎస్ హయాంలోనే డబ్బుల పంపిణీ జరిగిందని సుడా చైర్మన్ ఆరోపించారు. ఓటర్లను గంగుల కమలాకర్ అవమానిస్తున్నారని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు మధ్య పాలనను ప్రజలు తెలుసుకున్నారని సుడా చైర్మన్ అన్నారు..

## రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో 80శాతం కాంగ్రెస్ విజయం ఖాయం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి ) రాష్ట్రవ్యాప్తంగా 80 శాతం కంటే ఎక్కువ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిన సందర్భంగా కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలు విశ్వాసం ఉంచారని పేర్కొన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎన్నికల్లో ఉద్రిక్తత వాతావరణం సృష్టించాయని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ప్రయత్నం చేశాయని ఆరోపించారు. కేంద్రంలో సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ పట్టణ సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. మున్సిపాలిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేంద్రం తగిన నిధులు విడుదల చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలి

ముస్తాబాద్, జనవరి 11 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఈరోజు ప్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెట రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యువ మండల అధ్యక్షుడు శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ పై అహంకారపూరితంగా, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే కేటీఆర్ కి క్షమాపణలు చెప్పాలని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగంలో విశేష సేవలు అందించిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడిపై అసభ్యంగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. దళిత సమాజానికి చెందిన ఎమ్మెల్సీగా ఉన్న అద్దంకి దయాకర్, గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంపై కాంగ్రెస్



ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పుడు స్పందించలేదని విమర్శించారు. అలాగే దళితులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిధులు కోరడంలోనూ చురుకుగా వ్యవహరించలేదని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో ముక్క మల్లయ్య, యండి జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతికి దరఖాస్తులు ఆహ్వానం

గంభీరావుపేట ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి లో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత బుధవారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 28. ఆరవ తరగతి అందుబాటులో 100 సీట్లు ఉన్నాయని, మరియుఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోగలరని, తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ టీజీ ఎమ్మెస్, తెలంగాణ గౌట్ ఇన్ లో అప్లై చేసుకోవాలని కోరారు.



## కాలువ కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు

**పంటలు ఎండిపోవడంతో రోడ్డెక్కిన రైతులు**
**కామ్రేడ్ బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి**

తిమ్మాపూర్ ఫిబ్రవరి 11 ( ప్రజాజ్యోతి )

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామ శివారులో కాల్వ కబ్జా ప్రదేశంలో సందర్శించి అనంతరం నిరసన తెలియజేసిన బోయిని తిరుపతి అనంతరం తిరుపతి మాట్లాడుతూ కరీంనగర్ మిల్క్ డైరీ వారి యొక్క ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ కొరకు ఎంఎంఆర్ కుడికాలువకు సంబంధించిన ఫోర్ యల్ డిస్ట్రిబ్యూటరీ యొక్క సెవెన్ ఆర్(7R)మైనర్ కాల్వ యొక్క వన్ ఆర్ (1R)మైనర్ కాల్వ పై అనాధికారికంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు మిక్సింగ్ ప్లాంట్ కు రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇరిగేషన్ కాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టినారు

అప్పుడే నీటిపారుదల శాఖ విభాగం2 సర్కిల్ 1 లోజనవరి 22నా EE కి ఫిర్యాదు చేసి బ్రిడ్జి నిర్మాణం ఆపాలని కోరడం జరిగింది.కానీ వాళ్ళు పట్టింపు లేనట్టుగా మాకేం సంబంధం లేదన్న రీతిలో వ్యవహరించినారు మిక్సింగ్ ప్లాంట్ యజమాన్యం దర్జాగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు రోడ్డు వేసుకున్నారు అసలు సమస్య ఇక్కడే మొదలైంది 1R కాల్వ యొక్క నీళ్లు బ్రిడ్జ్ తప్పుడు పద్ధతిలో వాళ్ళ ఇష్టానుసారంగా కట్టడం వల్ల కింది పొలాలకు



వెళ్లాల్సిన నీళ్లు బ్రిడ్జి అడ్డుగా ఉండడంవల్ల వ్యవసాయ పొలాలకు నీళ్లు పోవడం లేదు దీంతో పొలాలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కే పరిస్థితి దాకా వచ్చింది యజమాన్యం తప్పు తెలుసుకొని బ్రిడ్జి కట్టడం తప్పు అనధిక కట్టామని బ్రిడ్జి పక్క నుండి సొంతంగా కాల్వ తిసి పైప్ లైన్లు వేస్తూ దాని ద్వారా నీళ్లు వస్తాయి అని సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ఇంత తతంగం జరిగిన ఇరిగేషన్ శాఖ విభాగంతో సర్కిల్ వన్ ఈ ఈ చీమకుట్టినట్టు కూడా లేదు అతనికి ఇరిగేషన్ శాఖలో కుర్చీకే పరిమితం అయిపోయారు మోకా ఎంక్వైరీ కి వచ్చిన జేఈ వారికి పేపర్స్ ఉన్నాయా లేవా అన్న విషయాన్ని కూడా ఫిర్యాదుదారునికి రైతులకు చెప్పడం లేదు గోప్యంగా ఉంచుతున్నారు.దీన్ని బట్టి అధికారులు ప్లాంట్ యజమానులు కుమ్మక్కై బ్రిడ్జి నిర్మాణం చేసి రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు కావున ఇరిగేషన్ ఎస్సీ జిల్లా కలెక్టర్ తక్షణమే దీనిమీద పూర్తిస్థాయి నివేదిక తీసుకొని బ్రిడ్జిని మొత్తానికే తీసివేసి కిందనున్న రైతులకు నీళ్లు పోయే విధంగా చేసి ఈ అక్రమ కట్టడాలకు సహకరించినటువంటి సర్కిల్ వన్ ఈ ఈ ని శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పక్షాన కోరడం జరిగింది బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో

గ్రామ శాఖ కార్యదర్శి ముత్త ఎల్లస్వామి,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసు పి రాజయ్య, సురేష్,ఉప్పరపు ఎల్లయ్య,కే రమేష్ కే అరవింద్ రైతులు పెద్ది మల్లేశం మార్కొండ బాలయ్య గుంటి శ్రీనివాస్ పి ఐలయ్య, తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహాశివరాత్రి జాతరకు ఘన ఏర్పాట్లు - భక్తులకు అన్ని సౌకర్యాలు

వేములవాడ, ఫిబ్రవరి, 11: ప్రజాజ్యోతి. వేములవాడలోనిపట్టణం లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో



జరగబోయే మహాశివరాత్రి జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణలు, భారీ గేట్లు, వాహనాలను సక్రమంగా నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే శివార్చన కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదిక (స్టేజ్) ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం, స్వామి–అమ్మవార్ల రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు.

అదనంగా సానిటేషన్ చర్యలు, పారిశుభ్రత పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు (టాయిలెట్స్), సీసీ రోడ్ల సౌకర్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేస్తూ ఆలయ అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య,ఐఏఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పర్యటనలోని ముఖ్యాంశాలు వెలుగుమట్ల రోడ్డు పనుల పరిశీలన వెలుగుమట్ల ప్రధాన రహదారి వెంబడి జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. రహదారి నిర్మాణం,డివైడర్ల సుందరీకరణ, మొక్కల పెంపకంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ) గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఆవరణలో జరుగుతున్న సివిల్ పనులను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులకు ఆదేశాలు ఈ సందర్భంగా కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పనులను నిర్ణీత కాలపరిమితిలోగా (రాఅ ఎఆవవ) నాణ్యతతో పూర్తి చేయాలి. నిర్మాణ పనుల్లో ఎక్కడా అలసత్వం వహించకూడదని, క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పనులను వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధమైన కార్మికులు





**వేంసూరు ఫిబ్రవరి11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల పల్లెల్లో నేడు జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గూర్చి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ బుధవారం మర్లపాడు, వెశీకటాపురం, భరణిపాడు, కందుకూరు,దుద్దుపూడి తదితర గ్రామాలలో ముమ్మర ప్రచారం చేశారు. కార్మికులను పని ప్రదేశాల వద్ద కలుసుకొని కరపత్రాలు పంచుతూ సమ్మె విశిష్టత ను వివరించారు. కార్మికులకు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు,వేతనాలు పెంచుకున్నే హక్కు లేకుండా తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని, విత్తన, విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సమ్మె జరుగుతుందని రాజకీయాలకతీతంగా గురువారం జరగనున్న సకలజనుల సమ్మె,నిరసన ప్రదర్శనలో ప్రజలు పాల్గొనాలని మల్లూరు పిలుపునిచ్చారు. బీజేపీ మోదీ ప్రభుత్వ ఒంటెద్దు పోకడకు వ్యతిరేకంగా దేశ రక్షణ కోసం జరుగుతున్న మహత్తర పోరాటమే సమ్మె అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెంపుల హరిబాబు, పరసా అప్పారావు,షేక్ బాజీ,బింగి వేణు, కిస్ట కొండయ్య, నల్లమోతుల శ్రీను, శివ, చీపి రామకృష్ణ, పూరేటి సుగుణరావు, తుంగా శేషయ్య, మధు, రాజేశ్వరి, మారుతమ్మ, కోలా గోపి, మేకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాల జాతర పరిసరాలను పరిశీలించిన ఎంపీఓ



**కారేపల్లి, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటిలింగాల దేవాలయ పరిధిలో శివరాత్రి పర్వదినం రోజు నుంచి మూడు రోజులపాటు జరుగు జాతర జరుగు పరిసరాలను బుధవారం సింగరేణి ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో జాతర సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేసే విధానాలను, వాహనదారులు వచ్చిపోయే రహదారులను, పార్కింగ్ చేసి ప్రదేశాలను, భక్తులు గుడిలోకి వచ్చి స్వామివారిని దర్శించుకుని బయటకు వెళ్లే మార్గాలను పరిశీలించి ఆలయ కమిటీకి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి పలు సూచనలు, సలహాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆలేం వెంకటేశ్వర్లు, సర్పంచ్ దారావత్ హేమలత, కార్యదర్శి జి. నెహ్రూ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దు

– మానసిక వైద్య నిపుణులు





**కారేపల్లి, ఫిబ్రవరి 1 1,ప్రజాజ్యోతి:** విద్యార్థులు పరీక్షలంటే ఎటువంటి ఆందోలన చెందవద్దని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సోహెల్ అహ్మద్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ పాఠశాలలో బుధవారం త్వరలో జరగబోవు ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి.రామారావు, మండల వైద్యాధికారి బి. సురేష్ తో కలిసి పరీక్షలకు విద్యార్థులు ఎలా చదువుకోవాలి, ఎలా పరీక్షలు రాయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షోయెల్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దు. ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలను వారి సూచనల మేరకు శ్రద్ధతో క్రమ పద్ధతిలో పఠనం చేయాలి. అలాగనే తోటి విద్యార్థుల సలహాలు, సూచనలు కూడా పాటించాలి. సరైన సమయంలో శ్రద్ధగా చదివి ప్రశాంతంగా పక్షరాయాలని, బట్టి పట్టి పరీక్షలు రాసే విధానం మంచిది కాదు దాని వలన పరీక్షల్లో ఫెయిల్ అయ్యే అవకాశం ఉంటుంది, భవిష్యత్తులో పై తరగతులకు వెళ్లే అవకాశం ఉ ండదు అని అయన పేర్కొన్నారు. సమయానికి అనుకూలంగా క్రమశిక్షణతో ఉపాధ్యాయుల సూచన, సలహాల ప్రకారం శ్రద్ధగా చదివి పరీక్షలు ప్రశాంతంగా రాసి ప్రతి ఒక్కరూ అత్యధిక మార్కులతో పాస్ కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు

- సీఎంఏ (జహీరా) ఫలితాల్లో మెరిసిన సామాన్య వ్యాపారి కుమార్తె అఖిల నాగ రమ్య
- పేదరికాన్ని జయించిన పట్టుదల సీఎంఏగా అరవపల్లి అఖిల నాగ రమ్య ఘనవిజయం
- ఎంతటి కష్టమైనా లక్ష్యం ముందు చిన్నదే అని నిరూపించిన అఖిల నాగ రమ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఒక సామాన్య మధ్యతరగతి అమ్మాయి. ఒక చిన్న వ్యాపారి కుమార్తెగా, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్ (సి ఎం ఎ) వంటి ప్రతిష్టాత్మక కోర్సులో అఖిల నాగ రమ్య సాధించిన విజయం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. శ్రమయే పెట్టుబడిగా అరవపల్లి అఖిల నాగ రమ్య ఒక సామాన్య కుటుంబానికి చెందిన అమ్మాయి. ఆమె తండ్రి ఒక చిన్న వ్యాపారి. రోజువారీ సంపాదనతో కుటుంబాన్ని పోషిస్తూనే, తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించాలని ఆయన కలలు కన్నారు. తల్లిదండ్రులు తమ అవసరాలను త్యాగం చేసి, కేవలం పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించారు. సీఎంఏ అనేది దేశంలోనే అత్యంత కఠినమైన వృత్తి విద్యా కోర్సుల్లో ఒకటి. కోచింగ్ ఫీజులు, పుస్తకాల ఖర్చు భారమైనప్పటికీ,అఖిల తన పట్టుదలను వదలలేదు. క్రమశిక్షణ ప్రతిరోజూ క్రమం తప్పకుండా 10 నుండి 12 గంటల పాటు కఠిన సాధన. సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ,కేవలం చదువుపైనే దృష్టి. ప్రోత్సాహం ఎన్ని అడ్డంకులు ఎదురైనా మేమున్నాం అంటూ భరోసా ఇచ్చిన తల్లిదండ్రులు. తల్లిదండ్రుల ఆనందం తమ కుమార్తె సీఎంఏ పూర్తి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవడంపై ఆమె తల్లిదండ్రులు ఆనంద బాష్పాలు రాల్చారు. మా కష్టం ఈనాటికీ ఫలించింది. మా అమ్మాయి పట్టుదల మాకు గర్వకారణం" అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ కుమార్తె విజయం తమ సామాజిక వర్గంలోనే కాకుండా, పేద విద్యార్థులందరిలో కొత్త ఆశలను నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అఖిల నాగ రమ్య సందేశం ఈ విజయం నాది మాత్రమే కాదు,నా తల్లిదండ్రుల నిరంతర శ్రమది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని చదువును మధ్యలో వదిలేయకూడదు. లక్ష్యం పట్ల స్పష్టత, సాధించాలనే తపన ఉంటే ఏ అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయవచ్చు. నాలాంటి ఎంతోమంది విద్యార్థులకు నా విజయం స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను అని అఖిల తెలిపారు. అరవపల్లి అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయం అభినందనీయం. కష్టపడి చదివితే విజయం వరిస్తుందని, పట్టుదల ఉంటే కానిది ఏదీ లేదని ఆమె నిరూపించారు. ఈ విజయం ఆమె కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా గర్వకారణం.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

- అత్యధిక పోలింగ్ 86.97%
- పటిష్ట బందోబస్తులో మున్సిపల్ ఎన్నికలు
- ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే రాగమయి











**సత్తుపల్లి ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు బుధవారం ప్రతిష్ట బందోబస్తు నడుము ప్రశాంతంగా ముగిసినవి. 23 వార్డ్ లకు గాను 84 మంది అభ్యర్థులు కాంగ్రెస్,బి ఆర్ ఎస్,బిజెపి అన్ని వార్డుల నుండి పోటీ చేయగా 28,830 మంది ఓటర్లు ఉండగా,అత్యధిక పోలింగ్ 86.97% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్,సిఐ తుమ్మల శ్రీహరి పట్టిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను ముగించారు. 23 వార్డ్ లో కలిపి పురుషులు 13620, మహిళలు15,195 అత్యధికంగా మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకొని ఉన్నారు. స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటు హక్కును నిర్ణయించగా 5 గంటలకు పోలింగ్ ముగించారు. పోలీస్ బందోబస్తు నడుమ బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. శుక్రవారం మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో వాటిని లెక్కించి అభ్యర్థుల ఫలితాలను వెల్లడిస్తారు. అప్పటివరకు అభ్యర్థులు వేచి చూడాల్సిందే. సత్తుపల్లి ప్రజలు తమ ఓటును వేసి ఎవరికి పట్టం కడతారో, వేచి చూడాలి. ఎలక్షన్ సరళని గంట,గంటకు పరిశీలిస్తూ ఏసిపి ఎటువంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు వహించారు. వయోవృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేసి వారికి ముందుగా ఓటు వినియోగించుకునే విధంగా సిబ్బంది సహకరించారు.

## జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు 73.33% పోలింగ్ నమోదు

– పోలింగ్ సమయం ముగిసినా క్యూలో ఉన్న ప్రతి ఓటరికి అవకాశం – జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్



**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 11 ,ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 73.33 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు అర్బన్ లోకల్ బాడీల పరిధిలో మొత్తం 106 వార్డులు, 288 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు, జిల్లాలో మొత్తం 1,85,348 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 88,738 మంది, మహిళలు 96,572 మంది, ఇతరులు 38 మంది ఉన్నట్లు వివరించారు. సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 1,35,910 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో మొత్తం 16,850 మంది ఓటర్లలో 12,839 మంది (76.20%) ఓటు హక్కు వినియోగించుకోగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1,34,775 మంది ఓటర్లలో 99,992 మంది (74.19%) ఓటు వేశారన్నారు, యెల్లందు మున్సిపాలిటీలో 33,723 మంది ఓటర్లలో 23,079 మంది (68.44%) ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. పోలింగ్ సమయం సాయంత్రం 5 గంటలకు ముగిసినప్పటికీ, అప్పటికే పోలింగ్ కేంద్రాల లోపల క్యూలో నిలుచున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను పారదర్శకంగా, నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తైన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సంబంధిత స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద తగిన భద్రతా సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని వెల్లడించారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఇల్లందులో 68.56 శాతం పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు





**ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. ఇల్లందులో 33,723 ఓట్లలో పురుషులు 16,222, మహిళలు 17,497, ఇతరులు నలుగురు ఉన్నారు. వీటిలో పురుషులు 11,152, మహిళలు 11,965, ఇతరులు నాలుగు ఓట్లను వినియోగించుకున్నారు. మొత్తం 33,723 ఓట్లకు 23,121 ఓట్లతో 68.56 శాతం పోలింగ్ నమోదైంది. 24 వార్డులకు గాను 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 260 మంది పోలింగ్ సిబ్బందితోపాటు 200కు పైగా పోలీస్ సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారు. ఉదయం నుండి పోలింగ్ బూతుల వద్ద జనాలు బారులు తీరకుండానే వచ్చి ఓట్లు వేసి వెనుతిరిగారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు పర్యవేక్షణలో ఇల్లందు, టేకులపల్లి సీఐ లు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ లు, సిబ్బందితో భారీ బందోబస్తు చేపట్టారు. అదేవిదంగా పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు పరిశీలించి పోలింగ్, బందోబస్తు గురించి ఇల్లందు డిఎస్పి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, జనాలు గుంపులు గుంపులుగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని, అలాంటి విషయాలపై ఏమైనా సమాచారం అందితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## ఓటు హక్కును వినియోగించుకున్న మహిళలు

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

పరకాల, ఫిబ్రవరి 11, (ప్రజా జ్యోతి): పరకాల మున్సిపల్ ఎన్నికలలో 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో బుధవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం





7 గంటల నుండి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లతో ఎటువంటి అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులకు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో పోలింగ్ శాతం 80.58% వరకు జరిగినట్లు అధికారులు తెలియజేశారు. అనంతరం ఎన్నికల అధికారులు బ్యాలెట్ బాక్స్ లను సీల్ వేసి గణపతి డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు.

## ఓటేసిన పలువురు ప్రముఖులు

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కను వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. పోలింగ్ కొనసాగుతున్న వేళ పలు జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మహబూబాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్యకర్తల మధ్య ఘర్షణలు, నినాదాలు, దొంగ ఓట్ల యత్నాలు వంటి ఘటనలు వెలుగుచూశాయి. పోలీసులు వేగంగా స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని 32, 33 పోలింగ్ బూత్‌ల వద్ద స్వల్ప ఘర్షణలు జరిగాయి. 14వ వార్డులో పోటీలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఘర్షణకు దిగాయి. కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనతో పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత పెరిగింది. సమాచారం అందుకున్న వెంటనే భారీగా పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు 14వ వార్డులో భారీగా పోలీసులను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.నిజామాబాద్ జిల్లాలో బుధవారం ఉదయం 9 గంటల వరకు 14 శాతం పోలింగ్ నమోదైంది. నగరంలోని కోటగల్లీ 25వ డివిజన్‌లో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీజేపీ, కాంగ్రెస్ నేతలు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు.. వెంటనే అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పెద్ద ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. బోధన్ పట్టణంలో ఎంఐఎం, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం నినాదాలు చేస్తూ ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. నిజామాబాద్ జిల్లాలోని రాకాసిపేట్ పోలింగ్ కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించిన ఘటన వెలుగులోకి వచ్చింది.

# మాజీ ఎమ్మెల్యే సురేందర్ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కరాని,ఆయన అనుచరులతో పోలింగ్ కేంద్రాలకు ఏలా వెళ్తారని పోలీసులకు ప్రశ్నిస్తే,మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను అక్రమ అరెస్టు చేసి నాగిరె



డ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.దింతో మాజీ ఎమ్మెల్యే అరెస్టును నిరసిస్తూ నాగిరెడ్డిపేట్ లోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాస్తారోకో చేపట్టారు.సీఎం డౌన్,పోలీసులు డౌన్ అంటూ నినాదాలు చేశారు.అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దింతో రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.అనంతరం వారు నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఒడిపోతున్నామని భయంతో దౌర్జన్యానికి దిగుతున్నారని, పోలింగ్ కేంద్రాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ వెళ్లడం విరుద్ధమని ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విలేకరులతో మాట్లాడుతూ .. మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికల ఉల్లంఘన చేశాడంటూ ప్రభుత్వ బాధ్యతల్లో ఉన్న పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్న మేము చూస్తూ ఊరుకోవాలా అధికారులు,పోలీసులు ఎమ్మెల్యేకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారంటూ ఆరోపణలు వ్యక్తం చేశారు.ఏ అధికారంతో ఎమ్మెల్యేను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించారని ఎన్నికలవేళ 144 సెక్షన్ అమలులో ఉండగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారి అనుచరులతో పోలింగ్ కేంద్రాలకు ఎలాంటి అనుమతి లేకుండా ఎలా వెళ్తారని,పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్ కోసమే ఎమ్మెల్యే ప్రయత్నిస్తుంటే దానికి మేము అడ్డుపడితే ఏ విధంగా అరెస్టు చేస్తారని,ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని కానీ ప్రజాస్వామాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కానీ ఎల్లారెడ్డిలో అరాచక పాలన కొనసాగుతుందని,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చట్టాన్ని తన చేతిలో తీసుకొని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని ప్రయత్నిస్తున్నారన్నారు.ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ఎగిరేది గులాబీ జెండా ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హస్తగతం కానున్న పురపాలికలు!?

మొదటిపేజీ తరువాయి..

వారి అంచనాల మేరకు మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబుబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు ప్రదర్శించింది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నదని వెల్లడించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని చెప్పింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర పోషించనుందని సర్వే వెల్లడించింది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 36శాతం , బీఆర్ఎస్ 29.7శాతం, బీజేపీ 19.3శాతం ఓట్లను సాధించవచ్చని సర్వే పేర్కొంది.
రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 1210–1290 వార్డులను, బీఆర్ఎస్ 860–930 వార్డులను, బీజేపీ 250–270 వార్డులను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. మొత్తంగా చూస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత పటిష్టం చేసుకోగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయనే విధంగా సర్వే ఫలితాలు వెలువరించింది రామగుండంలో కాంగ్రెస్ 30–34, బీఆర్ఎస్ 16–20, బీజేపీ 3–6, ఇతరులు 4–7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మంచిర్యాలలో కాంగ్రెస్ 39–43, బీఆర్ఎస్ 8–12, బీజేపీ 6–9, ఇతరులు 1–2 వార్డులు
గెలుపొందే అవకాశం ఉంది. కొత్తగూడెంలో కాంగ్రెస్ 28–34, బీఆర్ఎస్ 7–9, సీపీఐ 14–16, ఇతరులు 2–4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26–30, బీఆర్ఎస్ 18–22, బీజేపీ 6–8, ఎంఐఎం 2–4, ఇతరులు 0–1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. నల్లగొండలో కాంగ్రెస్ 21–26, బీఆర్ఎస్ 8–12, బీజేపీ 6–10, ఎంఐఎం 2–4, ఇతరులు 1–2 వార్డులు గెలుపొందే అవకాశం. నిజామాబాద్ లో కాంగ్రెస్ 10–16, బీఆర్ఎస్ 2–4, బీజేపీ 26–31, ఎంఐఎం 8–12, ఇతరులు 1–2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్ 14–16, బీఆర్ఎస్ 10–12, బీజేపీ 24–29, ఎంఐఎం 6–9, ఇతరులు 1–3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మొత్తంగా 68–76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29–36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3–5 బీజేపీ, 0–1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి 36 శాతం, బీఆర్ఎస్ కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఏఐఎంఐకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 1210–1290, బీఆర్ఎస్ 860–930, బీజేపీ 250–270, ఏఐఎంఐఎం 35–44, సీపీఐ 12–17, సీపీఎం 10–14, ఇతరులు 90–110 వార్డులు గెలుపొందే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్



మొదటిపేజీ తరువాయి..

ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేస్తారు. పోలీసుల భారీ భద్రత నడుమ వీటిని నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే దాదాపు 62శాతం పైగా పోలింగ్



నమోదైంది. మున్సిపాలిటీల్లో ఓటింగ్ శాతం కార్పొరేషన్ల కంటే మెరుగ్గా ఉన్నట్లు ప్రాథమిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బందోబస్తు, తీరును సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. సీపీ ముందుగా కుత్బుల్లాపూర్ జోన్ లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎల్లంపేట మున్సిపాలిటీలోని రావెల్ కోల్ జెడ్పీహెచ్ స్కూల్, ఎల్లంపేట జెడ్పీహెచ్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో పర్యటించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఉన్న లాల్ గడి మలక్ పేట్ జెడ్పీహెచ్ స్కూల్, అలియాబాద్ ఎంపీపీఎస్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి జోన్ లోని పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీల లోని ఇంద్రేశం ఎంపీయుపీ స్కూల్, ఇస్నాపూర్ జెడ్పీహెచ్ స్కూల్, చిట్కూల్ ఎంపీపీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. సైబరాబాద్ సీపీ వెంట డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డిసిపి సీ.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డిసిపి సాయి మనోహర్, ఎస్బీ డిసిపి సుధీంద్ర, క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, డబ్ల్యు అండ్ ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కరణం, పీడీ సెల్ ఏడీసీపీ సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తం, శేరిలింగంపల్లి ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# స్నేహం..

## స్నేహమంటే ఏమిటి ఈ రోజుల్లో స్నేహం కొన్న బంధం

స్నేహం ఒక పరిశీలన
నేటి సమాజంలో స్నేహం అనే పదానికి అర్థం మారుతోంది.ఒకప్పుడు ప్రాణాలిచ్చే స్నేహితులు ఉండేవారు, కానీ ఇప్పుడు అవసరానికి వాడుకునే మిత్రులు ఎక్కువవుతున్నారు.స్వార్థంతో కూడుకున్న స్నేహం, మోసం
నేటి యువతలో చాలామంది స్నేహాన్ని ఒక మెట్టులా వాడుకుంటున్నారు.ధనం,అధికారం లేదా ఏదైనా సహాయం ఆశించి చేసే స్నేహం ఎప్పుడూ శాశ్వతం కాదు. పని




పూర్తయ్యాక ముఖం చాటేయడం, నమ్మక ద్రోహం చేయడం వంటివి స్నేహంలో మోసానికి నిదర్శనాలు. నమ్మిన స్నేహితుడే వెన్నుపోటు పొడిచినప్పుడు కలిగే బాధ వర్ణనాతీతం. స్నేహమంటే ఇదేనా? అని ప్రశ్నించుకునేలా నేటి కొన్ని సంఘటనలు ఉంటున్నాయి.
స్నేహానికి మంచి పునాది ఏమిటి?
ఒక దృఢమైన స్నేహానికి పునాది నమ్మకం, నిజాయితీ,నిస్వార్థం: ఎదుటివారి నుండి ఏమీ ఆశించకుండా ఉండటం.సమానత్వం హోదాలు,ఆస్తులతో సంబంధం లేకుండా గౌరవించుకోవడం.మద్దతు:కష్టకాలంలో నీడలా తోడుండటం.స్వార్థం లేని స్నేహం ఎప్పుడు వస్తుంది?స్వార్థం లేని స్నేహం అనేది మనసుల మధ్య అవగాహన ఉన్నప్పుడు వస్తుంది. ఎప్పుడైతే మనం "నాకేం వస్తుంది?" అని కాకుండా, "నేను నా స్నేహితుడికి ఏం చేయగలను? అని ఆలోచిస్తామో, అప్పుడు నిజమైన స్నేహం పుడుతుంది. అది ఒకరి లోపాలను మరొకరు అంగీకరించి,ఒకరి ఎదుగుదలను చూసి మరొకరు సంతోషించినప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.స్నేహబంధం అంటే ఏమిటి స్నేహబంధం అంటే కేవలం కలిసి తిరగడం లేదా పార్టీలు చేసుకోవడం కాదు.రక్తం పంచుకోకపోయినా, ఒకరి కష్టాన్ని మరొకరు పంచుకునే అరుదైన బంధమే స్నేహం.అది ఒక భరోసా.ప్రపంచమంతా మనల్ని వదిలేసినా, నేనున్నానని ధైర్యం చెప్పే ఒక గొంతుక. స్నేహం అనేది ఒక బాధ్యత, ఒక గౌరవం.ముగింపు యువత గమనించాల్సింది ఏంటంటే స్నేహం అనేది కాలక్షేపం కోసం కాదు, అది జీవితకాల ప్రయాణం. మోసంతో కూడిన స్నేహం తాత్కాలిక సంతోషాన్ని ఇవ్వొచ్చు కానీ,నిస్వార్థమైన స్నేహం మాత్రమే జీవితాంతం తోడుంటుంది.

**ప్రజా జ్యోతి దినపత్రిక**
**ఖమ్మం జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్**

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ఆసక్తికర ట్వీట్ చేశారు. అలానే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఫైర్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్.. ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు' అని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసు శాఖను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## థాయి స్కూల్‌లో నరమేధం

మొదటిపేజీ తరువాయి..

చేసుకున్నాడు. పాఠశాలలో కాల్పుల మోత వినపడగానే రోడ్డుపై జనాలు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్ లో వైరల్ అవుతోంది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనేక మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల లోపల చిక్కుకున్నారని



పోలీసులు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు హాట్ యాయ్ పోలీసులు పాఠశాలను చుట్టుముట్టారు. సాయుధుడితో చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తికి 18 ఏళ్ల వయసు ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. పాఠశాల లోపల ఉన్న బందీలను సురక్షితంగా విడిపించేందుకు భద్రతా దళాలు ప్రస్తుతం ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. అయితే తరవాత అతను ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967